
S.RADHAKRISHNA PRESENTS
(CHINABABU)
UNIVERSAL MEDIA
A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
శుక్రవారం 19 అక్టోబర్ 2012
20 పేజీలు • వెల ₹ 12/-
a
PURI JAGANNADH
film
ప్రపంచవ్యాప్తంగా
భారీ అంచనాలతో...
అక్టోబర్
18న
విడుదల
కెమెరామెన్ గంగతో
రాంబాబు
PURI JAGANNADH
DANAYYA D.V.V
MANI SHARMA
SAM K NAIDU
CHINNA
SR SEKKHAR
VIJAY
WT
PRAJAY
For All Mobile Downloads
SMS "CMGR" to 56060
www.purijagan.com
www.youtube.com/purijagannadh


R.R.MOVIE MAKERS
PRESENTS
Yellow Flowers
A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
శుక్రవారం 19 అక్టోబర్ 2012
20 పేజీలు • వెల పన్నెండు రూపాయలు
50
DAYS
శ్రీమన్నారాయణ
రమేష్ పుప్పాల - రవికుమార్ చావలి
రాజారవీందర్ - చక్రి - పోలూర్ ఘటికాచలం - సురేంద్రరెడ్డి - గౌతంరాజు - నాగేంద్రప్రసాద్



కె. అచ్చిరెడ్డి సమర్పించు
ఆర్. ఆర్. మూవీ మేకర్స్
A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
శుక్రవారం 19 అక్టోబర్ 2012
20 పేజీలు • వెల పన్నెండు రూపాయలు
COMING SOON
ఢమరుకం
డా॥ వెంకట్ దేవి శ్రీ ప్రసాద్ శ్రీనివాస్ రెడ్డి
ఎస్. ఎ. హమీద్ సురేష్ రెడ్డి చోటా కె. నాయుడు ISC
జె. ప్రభాకర్ రెడ్డి గౌతంరాజు విజయ్ అశోక్ వెలిగొండ శ్రీనివాస్ F!REFLY
www.dhamarukamm.com
For All Mobile Downloads SMS "DMRK" to 56060

చిత్రాంజలి
సినిమా వారపత్రిక

సంపుటి - 11 సంచిక 33
శుక్రవారం 19 అక్టోబర్ 2012
20 పేజీలు
వెల : రూ.12/-
గౌరవ అడ్వయిజర్
శ్రీ కొవ్వూరి అచ్చిరెడ్డి
ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్
రిపోర్టర్స్
జి. లత
బొమ్మదేవర వరప్రసాద్
స్టిల్ ఫోటో గ్రాఫర్
టి.కేశవచారి
మార్కెటింగ్
యు. రాజేష్
ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ స్టాఫ్
యం. శ్రీనివాస రాజు
కార్యాలయం: చిత్రాంజలి
ఫ్లాట్ నెం. 219, ఫస్ట్ ఫ్లోర్,
రోడ్ నెం. 78, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-500033.
ఫోన్: 040-23543390
ఫ్యాక్స్: 040-23546149
E-mail:
chitranjalicinema@yahoo.com
తూర్పు గోదావరి: టి. రాజు,
రాజమండ్రి.
ఫోన్: 0883-2444877
గుంటూరు: జి.యస్. రామయ్య
ఫోన్: 0863-2210334
కర్ణాటక: లక్ష్మీ న్యూస్ ఏజన్సీస్
జయనగర్ షాపింగ్ కాంప్లెక్స్
ఫోర్త్ బ్లాక్, జయనగర్,
బెంగుళూరు - 560 011
ఫోన్: 080-26631659
ఫ్యాక్స్: 080-41210437




# దసరాకు ఎన్టీఆర్ - దిల్ రాజు చిత్రం





యంగ్ లయన్ ఎన్టీఆర్ కథానాయకుడుగా హరీష్‌శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించనున్న చిత్రం కథాచర్చలు పూర్తయ్యాయి. దసరా పర్వదినాల్లో షూటింగ్ ప్రారంభించడానికి నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో బండ్ల గణేష్ నిర్మాతగా నిర్మిస్తున్న 'బాద్‌షా' చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్నారు ఎన్టీఆర్. దీని తర్వాత దిల్ రాజు చిత్రం సెట్స్ మీదకు వస్తుంది. పక్కా కమర్షియల్ విలువలతో మాస్, క్లాస్ ప్రేక్షకులను అలరించేలా ఇంకా పేరుపెట్టని ఈ చిత్రం తెరకెక్కుతుంది. దసరాకు లాంఛనంగా షూటింగ్ ప్రారంభించి, జనవరి నుండి రెగ్యులర్ షూటింగ్ జరుగుతుంది.

# రామ్‌చరణ్ 'నాయక్' జనవరి 9న



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తేజ 'రచ్చ' తరువాత అభిమానులు పండుగ జరుపుకునే చిత్రం 'నాయక్'. చిరు అభిమానులకు రెండు పండుగలు ఒకేసారి వస్తున్నాయి. ఒకటి మకర సంక్రాంతి, రెండోది రామ్‌చరణ్ 'నాయక్' జనవరి 9న విడుదలకు సిద్ధం చేస్తున్నారు. యూనివర్సల్ మీడియా బ్యానర్‌పై రామ్‌చరణ్, కాజల్, అమలాపాల్ హీరో హీరోయిన్లుగా వి.వి. వినాయక్ దర్శకత్వంలో డి.వి.వి. దానయ్య నిర్మాతగా నిర్మిస్తున్న 'నాయక్' చిత్రం కోసం అబిమానులు ఎదురు చూస్తున్నారు. వినాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ్‌చరణ్ పాత్ర చిత్రణ గత చిత్రాలకు భిన్నంగా, వైవిధ్యంగా ఉంటుందని మరో బ్లాక్‌బస్టర్ సినిమా అంటున్నారు.

# రవితేజ 'జింతాత'



కొత్త దర్శకుల పాలిట పెన్నిధి మాస్ రాజా రవితేజ. టాలెంట్ ఉండి దర్శకులుగా మారే వారికి నేను మీతో కలసి నడుస్తా అని అభయ హస్తం ఇచ్చే రవితేజ. ఇప్పుడు ఎస్ఎస్ రాజమౌళి దగ్గర సహాయ దర్శకుడుగా పనిచేసిన కోటి 'జింతాత' చిత్రాన్ని రవితేజ హీరోగా దర్శకత్వం వహిస్తున్నారు. దీనికి సాయి కొర్రపాటి నిర్మాతగా, ఎంఎం కీరవాణి సంగీత దర్శకత్వంలో సంక్రాంతికి షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం అశ్వనీదత్ చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్నారు రవితేజ.

# శ్రీకాంత్‌తో సౌదామిని క్రియేషన్స్ చిత్రం





ప్రముఖ నిర్మాత కెవివి సత్యనారాయణ సౌదామిని క్రియేషన్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ హీరోగా నిర్మించనున్న చిత్రం జనవరిలో సెట్స్‌పైకి రానుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి పరుచూరి బ్రదర్స్ స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. సాయికార్తీక్ సంగీత దర్శకత్వం వహిస్తారు. శ్రీకాంత్‌కు యాప్ట్ అయ్యే కథ, కథనంతో పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుంది. శ్రీకాంత్ నటిస్తున్న దేవరాయ, లక్కీ చిత్రాలు విడుదలకు సిద్ధమయ్యాయి. కెవివి సత్యనారాయణ నిర్మాతగా ఆదితో సుకుమారుడు, సాయిరాంశంకర్‌తో ఒక చిత్రం సెట్స్‌మీద ఉన్నాయి.

# తేజ 'వేయి అబద్ధాలు'





సంచలన దర్శకుడు తేజ 'చిత్రం', 'నువ్వు నేను', 'జయం' హిట్ చిత్రాల తర్వాత సాయిరామ్‌శంకర్ హీరోగా 'వేయి అబద్ధాలు' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 17న షూటింగ్ ప్రారంభం కానుంది. పాలడుగు ప్రభాకర్ నిర్మాతగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమణ గోగుల సంగీత దర్శకత్వంలో పూర్తి వినోదాత్మక కథాంశంతో సెట్స్‌మీదకు రానుంది. సాయిరాంశంకర్‌కు స్టార్‌డమ్ తెచ్చే సినిమా అవుతుంది. తేజ స్క్రిప్ట్ వర్క్‌లో బిజీగా వున్నారు.

# హీరోగా మారనున్న సంగీత దర్శకుడు జివి ప్రకాష్





తన సంగీతంతో తెలుగు, తమిళ చిత్రపరిశ్రమలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యువ సంగీత దర్శకుడు జివి ప్రకాష్‌కుమార్. తక్కువ కాల వ్యవధిలో 50 చిత్రాలకు సంగీత దర్శకుడుగా పనిచేశారు. తెలుగులోనే 14 చిత్రాలకు హిట్ సంగీతాన్ని ఇచ్చిన ఘనాపాటి ప్రకాష్. ఇప్పుడు ఎఆర్‌మురుగదాస్ దర్శకత్వంలో జివి ప్రకాష్‌ను హీరోగా ఫాక్స్‌స్టార్ సంస్థ చిత్రాన్ని నిర్మించనుంది. చక్కని యూత్‌ఫుల్ మ్యూజికల్ లవ్ స్టోరీతో కథానాయకుడుగా ప్రకాష్ కొత్త అవతారం ఎత్తుతున్నాడు.

# న్యూస్ కార్నర్

కింగ్ నాగార్జున హీరోగా కామాక్షి మూవీస్ పతాకంపై దశరథ్ దర్శకత్వంలో డి.శివప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్న 'లవ్‌స్టోరి' చిత్రం షూటింగ్ రామోజీ ఫిలింసిటీలో జరుగుతోంది.

విక్టరీ వెంకటేష్, సూపర్‌స్టార్ మహేష్‌లతో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న భారీ మల్టీస్టారర్ చిత్రం 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' హైదరాబాద్‌లో జరుగుతోంది. డిసెంబర్ 21 రిలీజ్.

విక్టరీ వెంకటేష్‌తో మెహర్ రమేష్ దర్శకత్వంలో యునైటెడ్ మూవీస్ పతాకంపై పరుచూరి కిరీటి నిర్మిస్తున్న 'షాడో' చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. జనవరి 11 రిలీజ్.

యంగ్‌టైగర్ ఎన్టీఆర్‌తో శ్రీను వైట్ల దర్శకత్వంలో పరమేశ్వర ఆర్ట్స్ పతాకంపై బండ్ల గణేష్ నిర్మిస్తున్న 'బాద్‌షా' చిత్రం షూటింగ్ అక్టోబర్ 11 నుంచి హైదరాబాద్‌లో జరుగుతుంది. జనవరి 11 విడుదల.

యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్‌తో యువి క్రియేషన్స్ పతాకంపై కొరటాల శివ దర్శకత్వంలో వంశీ, ప్రమోద్‌లు నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ ఇటలీలో జరుగుతోంది. జనవరి రిలీజ్

స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్‌తో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్ పతాకంపై బండ్ల గణేష్ నిర్మించే 'ఇద్దరమ్మాయిలతో' అక్టోబర్‌లో ప్రారంభం. అమలాపాల్ ఓ హీరోయిన్

మాస్ మహారాజా రవితేజతో వైజయంతి మూవీస్ పతాకంపై పరశురాం (బుజ్జి) దర్శకత్వంలో అశ్వనీదత్ నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

ఎగ్రెసివ్ హీరో గోపిచంద్‌తో శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర ఇండియా. ప్రై లి. పతాకంపై చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

ఎనర్జిటిక్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తు ఎన్.టి.ఆర్. ఆర్ట్స్ పతాకంపై సునీల్‌రెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్న భారీ చిత్రం 'ఓం' గ్రాఫిక్ వర్క్ జరుపుకుంటోంది.

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌తో యూనివర్సల్ మీడియా పతాకంపై సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి. వినాయక్ దర్శకత్వంలో డివివి దానయ్య నిర్మిస్తున్న 'నాయక్' చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

రైజింగ్‌స్టార్ రామ్‌తో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై ఛత్రపతి ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ తణుకులో జరుగుతోంది.

సిద్ధార్థ, సమంతలతో నందినిరెడ్డి దర్శకత్వంలో శ్రీ సాయిగణేష్ ప్రొడక్షన్స్ పతాకంపై బెల్లంకొండ సురేష్ నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

# 'కృష్ణం వందే జగద్గురుం' ఆడియో వేడుక



రానాలో తపన ఉంది. నటుడుగా మొదటి రోజు నుండి కష్టపడుతున్నాడు. మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. క్రిష్ టీమ్ కష్టపడ్డారు. ఈ చిత్రం తప్పక సక్సెస్ అవుతుందని హీరో వెంకటేష్ అన్నారు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రానా, నయనతార జంటగా క్రిష్ దర్శకత్వంలో వై.రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలుగా నిర్మించిన 'కృష్ణం వందే జగద్గురుం' ఆడియో విడుదల కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లోని సినీమాక్స్‌లో జరిగింది. రానా, క్రిష్‌లు కార్యక్రమాన్ని నిర్వహించారు. 'కృష్ణం వందే జగద్గురుం' ఆడియో సీడీని హీరో విక్టరీ వెంకటేష్ ఆవిష్కరించి దర్శకుడు రాజమౌళికి మొదటి సీడీని అందజేశారు. సారేగమ మ్యూజిక్ ద్వారా ఆడియో మార్కెట్‌లోకి రిలీజైంది.





ఈ సందర్భంగా క్రిష్ మాట్లాడుతూ తొమ్మిది నిమిషాలు మాత్రమే ఇందులో నాటక నేపథ్యం ఉంటుంది. మిగిలినదంతా ఓ అడ్వంచర్. చిరంజీవికి ఒక 'ఖైదీ'లా, రానాకి 'కృష్ణం వందే జగద్గురుం' నిలిచిపోతుంది. ఇది విలువలతో కూడుకున్న సినిమా. భగవద్గీతలోని సారాంశం ఈ చిత్రం ప్రధాన ఇతివృత్తం. సిరివెన్నెలగారు చెప్పిన ఒక చిన్న పాయింట్ ఆధారంగా ఈ కథ తయారు చేసుకున్నాం అన్నారు. **సిరివెన్నెల సీతారామశాస్త్రి మాట్లాడుతూ..** తెలుగు అంటే భారతీయత. దాన్ని కాపాడుకుంటూనే ఇన్నాళ్ళు పాటలు రాశాను. అదే దృక్పథంతో ముందుకెళుతున్నారు క్రిష్. 'గమ్యం' నుంచి ప్రయాణం మొదలై 'వేదం'తో ఊపందుకుని ఇప్పుడు 'కృష్ణం వందే జగద్గురుం' అంటున్నాడు. తన ఆర్తిని అద్భుతంగా ఆవిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమాలో దశావతార రూపకం రాసినపుడు ఇది రచించడానికే నేనిన్నాళ్ళు పరిశ్రమలో ఉన్నానేమో అనిపించింది. భగవద్గీతలోని సారాంశమే ఈ సినిమా. ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాడు క్రిష్ అన్నారు. **డా॥ డి. రామానాయుడు మాట్లాడుతూ..** ఏదైనా సిన్సియర్‌గా చేయమని రానాకి చెబుతాను. 'లీడర్' చేసినపుడు చాలా ఆనందపడ్డాను. తర్వాత బాలీవుడ్‌లో అమితాబ్‌తో నటించాడు. అప్పుడు అన్నాను తెలుగులో నువ్వు అమితాబ్ అంత కావాలని. ఈ సినిమా ట్రైలర్ చూశాక నా ఆశ నెరవేరుతుందేమో అనిపించింది అన్నారు. **విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ..** ప్రేక్షకులు ఎప్పుడూ మంచి సినిమాలనే ఆదరిస్తారు. ఇది మంచి సినిమా. ఆదరి స్తారనే నమ్మకం ఉంది. విడుదలైన తర్వాత గొప్ప సినిమా అంటారు అన్నారు. **హీరో రానా మాట్లాడుతూ..** నా గత చిత్రం ఫలితం నుంచి ప్రేక్షకులకు ఇంకా ఏదో కావాలని అనిపించింది. అప్పుడు తాత 'వాళ్ళకి కావాల్సింది తెలుగు సినిమారా' అని. ఇది అసలు సిసలైన తెలుగు సినిమా 'కృష్ణం వందే జగద్గురుం' అన్నారు. **నయనతార మాట్లాడుతూ..** క్రిష్ నాకు ఈ చిత్రంలో మంచి పాత్ర ఇచ్చారు. నా కెరీర్ తెలుగులో మొదలైంది వెంకటేష్ గారితోనే. ఇప్పుడు రానాతో సినిమా చేయడం ఆనందంగా వుంది అన్నారు. **రచయిత సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ..** క్రిష్‌గారు నాకు మంచి అవకాశం ఇచ్చారు. ఒక అద్భుతమైన సినిమాకి పనిచేశాననే సంతృప్తి లభించింది. ఇప్పుడు నేను ఈ సినిమా గురించి ఎంత తక్కు చెప్పినా చాలా ఎక్కువ చెప్పానని అనుకుంటారు.

# మాస్ సినిమాలు అంటే నాకు ఇష్టం

'డార్లింగ్', 'మిస్టర్‌పర్‌ఫెక్ట్' చిత్రాలప్పుడు టెన్షన్ పడతాను. మాస్ సినిమాలు చేసేటప్పుడు ఎలాంటి టెన్షన్ ఉండదు. నేను ఎక్కువగా ఇష్టపడేది మాస్ చిత్రాలే. వర్షం, ఛత్రపతి యాక్షన్ సినిమాలు. డార్లింగ్, మిస్టర్ పర్‌ఫెక్ట్ ప్రేమకథలు చేసినా నా అభిమానులు ఆదరించారు. ఇప్పుడు రెబల్ యాక్షన్ కథే. ఈ చిత్రానికి నా గత సినిమాలకన్నా మంచి ఓపెనింగ్స్, మంచి రిపోర్ట్స్ వచ్చాయి. ఆనందంగా వుంది.

**- ప్రభాస్**



శ్రీ బాలాజీ సినీ మీడియా బ్యానర్‌పై ప్రభాస్, తమన్నా, దీక్షాసేథ్ కాంబినేషన్‌లో లారెన్స్ రాఘవ దర్శకత్వంలో జె. భగవాన్, జె.పుల్లారావు నిర్మించిన 'రెబల్' చిత్రం విడుదలై మాస్, క్లాస్ ప్రేక్షకుల ఆదరణతో సక్సెస్ బాటలో నడుస్తోంది. ఈ సందర్భంగా పాత్రికేయులతో ప్రభాస్ మాట్లాడారు.

**'రెబల్' సక్సెస్ ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?**

'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్' తరువాత 'రెబల్' చిత్రం హ్యాపీ. మాస్ చిత్రాలకు కథ పెద్దగా ఉండదు. కొన్ని సినిమాలకు అనుకోకుండా చక్కని కథ కూడా ఉంటుంది. రెబల్ సినిమాకి కథకన్నా డాన్స్‌లు, ఫైట్స్, కామెడీ, సెంటిమెంట్ డామినేట్ చేస్తాయి. కమర్షియల్ సినిమాకి ఏం కావాలో రెబల్‌లో పూర్తిగా ఉన్నాయి. అభిమానులు, ప్రేక్షకులు సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు.

**'రెబల్'లో మీకు నచ్చిన సన్నివేశాలు?**

విలన్లు చీర కట్టుకుని చేసిన ఫైట్, క్లయిమాక్స్ సీన్స్, బ్రహ్మానందం, కోవై సరళ కామెడీ, పెదనాన్న గెటప్ బాగుంది. లారెన్స్ స్టయిలిష్‌గా తీశారు. దీపావళి పాట, ఇంటర్వెల్ సన్నివేశాలు నాకు బాగా నచ్చాయి. థియేటర్‌లో రెస్పాన్స్ బాగుంది. ఆలీ కామెడీ చిత్రానికి హైలైట్, తమన్నా సినిమాకి హైలైట్.

**'రెబల్' ఎవరు?**

ఈ చిత్రంలో రెబల్ పెదనాన్నే. ఆయన గెటప్ నాకు బాగా నచ్చింది. లారెన్స్ చాలా చక్కగా పెదనాన్న సీన్ తీశారు. పెదనాన్నతో వెనక్కి వెళ్ళండి అని ఒక సీన్‌లో చెప్పాల్సి ఉంది. వెనక్కి వెళ్ళమని నేను అనటం ఏమిటి? నేను అనను అని లారెన్స్‌తో చెప్పాను. సీన్ డిమాండ్ చేయడంతో సీన్‌లో పెదాలు కదిపి, డబ్బింగ్‌లో ఆయన లేరుకాబట్టి గట్టిగా చెప్పాను.

**వర్కింగ్ టైటిల్ వారధి లేక తడాఖానా?**

నా నెక్స్ట్ మూవీ టైటిల్ ఇంకా పెట్టలేదు. వర్కింగ్ టైటిల్ వారధి మాత్రమే. వారం రోజుల్లో టైటిల్ ప్రకటిస్తారు. రాజమౌళితో డిసెంబర్‌లో ప్రారంభిస్తాం. ఈ చిత్రం మాస్ కథ.

**మీ పెళ్ళి గురించి?**

ఇప్పుడు వరుస చిత్రాల్లో బిజీగా వున్నాను. నవంబర్‌లో వర్కింగ్ టైటిల్ చిత్రం పూర్తవుతుంది. డిసెంబర్‌లో రాజమౌళి దర్శకత్వంలో చిత్రం మొదలవుతుంది. రాజమౌళి చిత్రం తరువాత నా పెళ్ళి ఉంటుంది.



## అక్టోబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా కెమెరామెన్ గంగతో రాంబాబు

# పవన్ కళ్యాణ్ రుణం తీర్చుకుంటా: పూరీ జగన్నాథ్



**2000 సంవత్సరంలో దర్శకుడుగా అవకాశం ఇచ్చిన పవన్‌కళ్యాణ్. 'బద్రి' నుంచి 'కెమెరామెన్ గంగతో రాంబాబు' వరకు 27 చిత్రాలకు దర్శకత్వ బాధ్యతలు వహించిన పూరి జగన్నాథ్. 12 ఏళ్ళ తర్వాత మళ్ళీ పవన్‌కళ్యాణ్ - పూరిల కాంబినేషన్ ఒక సంచలన విజయానికి నాంది కాబోతోంది. ఒక విలేకరితో రాజకీయ నాయకుడు గొడవ పెట్టుకుంటే ఎలాంటి సంఘటనలు ఉత్పన్నమవుతాయి అనే పవర్‌ఫుల్ మాస్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రం అన్ని నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని అక్టోబర్ 18న విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా పూరి జగన్నాథ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పూరి జగన్నాథ్ మాట్లాడుతూ...**

'దర్శకుడుగా మార్చిన పవన్‌కళ్యాణ్‌కు జన్మత: రుణపడి వుంటాను. 12 ఏళ్ళ తర్వాత మళ్ళీ కళ్యాణ్‌తో సినిమా చేస్తున్నాను. ఈ 12 ఏళ్ళు మిస్ అయ్యాను. కళ్యాణ్ కోసం నాలుగేళ్ళ క్రితమే కథను రెడీచేశాను. రవితేజకు కథ చెప్పాను. ఎక్సలెంట్ చాలా బాగుంది అన్నారు. అదే 'కెమెరామెన్ గంగతో రాంబాబు'. ప్రతి సమస్యకు స్పందించే ఒక కుర్రాడు మీడియా రిపోర్టర్‌గా మారిన తర్వాత ఎలా స్పందిస్తాడు, అతడు ఎదుర్కొన్న పరిస్థితులే చిత్ర కథాంశం అని పూరి అన్నారు. రెండు రోజుల్లో సెన్సార్ పూర్తయి అక్టోబర్ 18న చిత్రం విడుదలవుతుంది. డి.వి.వి. దానయ్య గారితో నాల్గవ చిత్రం చేస్తున్నాను. పవన్‌కళ్యాణ్‌తో 27వ చిత్రం. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ ఫ్యాన్స్ పండుగ చేసుకుంటారు. కళ్యాణ్‌కు బాగా నచ్చిన సినిమా. డబ్బింగ్ కూడా మురిసిపోతూ చెప్పారు. రీ రికార్డింగ్ బాగా వచ్చింది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ మణిశర్మ బాగా చేశారు అన్నారు. తమన్నాతో నా ఫస్ట్ మూవీ బాగా చేసింది. ఈ చిత్రానికి హీరో హీరోయిన్లకు నంది అవార్డులు వస్తాయి. చాలా రోజుల తర్వాత కళ్యాణ్, ప్రకాష్‌రాజ్‌ల కాంబినేషన్ రిపీట్ అయింది. ఆలీ, బ్రహ్మానందం క్యారెక్టర్లు బాగుంటాయి. హీరో రాంబాబు విలన్ రానాబాబు (ప్రకాష్‌రాజ్) పోటాపోటీగా పాత్ర పోషణ వుంటుంది. **నిర్మాత దానయ్య మాట్లాడుతూ** పవన్‌కళ్యాణ్, పూరి రుణం తీర్చుకోలేనిది. పూరితో నాల్గవ చిత్రం. రీ రికార్డింగ్ బాగుంది. అక్టోబర్ 18న ప్రపంచవ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో రిలీజ్ చేస్తున్నాం. మీడియాకు సపోర్ట్ చేసే సినిమా అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌కు సూపర్ బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుంది. తమ్ముడు, ఖుషి, గబ్బర్‌సింగ్ అదే స్థాయిలో అత్యధిక థియేటర్లలో నైజాం ప్రాంతంలో రిలీజ్ చేస్తున్నాం' అన్నారు.







# 'షాడో' డిఫరెంట్ మూవీ: వెంకటేష్



వెంకటేష్, తాప్సీ హీరో హీరోయిన్లుగా యు స్క్వేర్ మూవీస్ బ్యానర్‌పై మెహర్ రమేష్ దర్శకత్వంలో పరుచూరి శివరామప్రసాద్ నిర్మిస్తున్న 'షాడో' చిత్రంలో హీరో శ్రీకాంత్ ఓ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం టీజర్‌ను ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ఫంక్షన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ టైటిల్ దర్శకుడు చెప్పినప్పుడు ఎగ్జయిట్ అయ్యాను. కథ విన్నప్పుడు సెట్ మీదకు ఎప్పుడు వస్తుందో వెంటనే చేయాలి అన్నట్లు ఎగ్జయిట్ అయ్యాను. మెహర్ రమేష్ నన్ను చాలా డిఫరెంట్ యాంగిల్స్‌లో చూపిస్తున్నారు. ఇది యూనివర్సల్ యాక్షన్ సినిమా. పిల్లలకు, పెద్దలకు నచ్చేవిధంగా ఉంటుంది అన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ వెంకటేష్‌గారితో నాలుగో సినిమా చేస్తున్నాను. అబ్బాయిగారు, కొండపల్లిరాజా, సంక్రాంతి తరువాత 'షాడో' చిత్రం చేస్తున్నాను. షాడో ఎంటర్‌టైన్‌మెంట్, డ్రామా మిక్స్‌చేసిన యాక్షన్ చిత్రం అన్నారు. తాప్సీ మాట్లాడుతూ ఈ చిత్రంలో గ్లామర్ స్టయిలిష్ రోల్ చేస్తున్నాను. ఈ సినిమాలో నటించడం లక్కీ అన్నారు. దర్శకుడు మెహర్ రమేష్ మాట్లాడుతూ శక్తి ఫెయిల్యూర్స్ తరువాత నన్ను నమ్మి వెంకటేష్ ఈ చిత్రానికి దర్శకుడుగా అవకాశం ఇచ్చారు. షాడో ఇప్పటికి 70 శాతం షూటింగ్ పూర్తయింది. సంక్రాంతికి రాబోతోంది. స్టయిల్‌తో పాటు విషయం ఉన్న చిత్రం. సెంటిమెంట్, యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మలేసియాలో వెంకటేష్, శ్రీకాంత్ రిస్కీ ఫైట్స్ చేశారు. యాక్షన్ ఫైట్స్‌లా కాకుండా డిఫరెంట్‌గా ఉంటాయి. తాప్సీ గ్లామర్ చిత్రానికి ఎసెట్ అన్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు కథ డిమాండ్‌నుబట్టి అంతగా ఖర్చు పెట్టారని, బడ్జెట్‌లేని భారీ చిత్రం అని కోన వెంకట్ అన్నారు.















Printed & Published by **A.Jayaprakash**. Printed at M/s. Kalajyothi Process Ltd., 1-1-60/5, RTC X Roads, Musheerabad, Hyderabad - 20.
Phone: 040-23543390, Fax : 040-23546149, RNI No. APTEL/2001/4894, Postal Regd. No. H-HD-981/2009-11.
Editorial & Marketing : Chitranjali, Plot No: 219, Road No: 78, Phase:III, Jubilee Hills, Hyderabad - 500 033





# ఇప్పటివరకు నా జీవితంలో ఇష్టమైన చిత్రం 'బ్రదర్స్' - సూర్య

## ప్రపంచవ్యాప్తంగా ఈనెల 12న విడుదల

**చలనచిత్రపరిశ్రమలోనే మొదటిసారిగా ఇండియన్ స్క్రీన్ మీద అవిభక్త కవలల కథా నేపథ్యంగా వస్తున్న చిత్రం 'బ్రదర్స్'. తమిళ్‌లో 'మాట్రాన్'గా వస్తున్న చిత్రం అత్యంత భారీ బడ్జెట్‌తో దర్శకుడు కెవి ఆనంద్ దర్శకత్వ పర్యవేక్షణలో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 12న విడుదలకు సిద్ధమైంది. భారీ చిత్రాల నిర్మాత బెల్లంకొండ సురేష్ ప్రతిష్టాత్మకంగా అత్యధిక థియేటర్లలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. రెండు భిన్నమైన అవిభక్త కవలలుగా సూర్య నటన అనితరసాధ్యంగా నిలుస్తుంది. సూర్య అభిమానులకు పెద్ద పండుగే మరి. లవర్‌బోయ్‌గా కెరీర్ ప్రారంభించి మాస్ హీరోగా ఎదిగిన సూర్యకు 'బ్రదర్స్' జీవితంలో మరపురాని సినిమాగా మిగిలిపోతుంది.**





అవిభక్త కవలలుగా మొదటిసారి తమిళ్ హీరో సూర్య నటించిన 'మాట్రన్' చిత్రాన్ని తెలుగులో 'బ్రదర్స్' టైటిల్‌లో శ్రీసాయిగణేష్ ప్రొడక్షన్స్ ప్రై. లి. బ్యానర్‌పై స్టూడియో గ్రీన్ అధినేత కె.ఇ. జ్ఞానవేల్‌రాజా సమర్పణలో బెల్లంకొండ సురేష్, బెల్లంకొండ గణేష్‌బాబు నిర్మాతలుగా కె.వి. ఆనంద్ దర్శకత్వంలో అనువదిస్తున్నారు. 'బ్రదర్స్' ఆడియో ఫంక్షన్ తాజ్ కృష్ణలో ఘనంగా జరిగింది. వి.వి. వినాయక్ 'బ్రదర్స్' సీడీని ఆవిష్కరించి మొదటి సీడీని హీరో సూర్యకు అందించారు.



**కె.ఇ. జ్ఞానవేల్‌రాజా మాట్లాడుతూ..** సూర్య, కార్తీ చిత్రాలను ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. భారీ బడ్జెట్‌తో ప్రెస్టీజియస్ ఫిలింగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించి హిట్ సినిమాగా నిలుపుతారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

**దర్శకుడు కెవి ఆనంద్ మాట్లాడుతూ..** థాయ్‌కి చెందిన అవిభక్త కవలల గురించిన వార్తను చదివి, ఆ వార్త స్ఫూర్తితో ఈ చిత్ర కథ తయారుచేశాం. ఈ చిత్రం విషయంలో ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకున్నాం. ఇద్దరు కవలలు ఉన్నకామెడీ ఫిలిం. 100 అడుగుల జెయింట్ వీల్‌పై ఫైట్ సూర్య ఎంతో రిస్క్‌చేసి చేశాడు. కాజోల్ కథలో కీలకమైన పాత్ర చేసింది. కాజల్ ఇంటిలిజెంట్ అమ్మాయి., ఈ సినిమాకు త్రీడి యానిమేషన్ కూడా ఉపయోగించాం. హారీస్‌జైరాజ్ చక్కని ఆరు పాటలు ఇచ్చారు. తమిళ్‌లో సూపర్ హిట్ అయ్యాయి. ఇక్కడ కూడా మంచి ఆదరణ పొందాలన్నారు.

**హీరో సూర్య మాట్లాడుతూ..** నాలుగేళ్ళ క్రితం విన్న కథ. నా జీవితంలో ఇష్టమైన చిత్రం 'బ్రదర్స్'. కొత్తగా డిఫరెంట్‌సినిమా. పూర్తిగా కామెడీ చిత్రం. ఏడాదిన్నరపాటు టీమ్ చాలా కష్టపడ్డారు. తెలుగులో మొదటిసారి నా క్యారెక్టర్‌కు డబ్బింగ్ చెప్పుకున్నాను. ఈ చిత్రం ద్వారా మంచి అనుభవం పొందాను. పాటలు తెలుగులోనూ చాలా చక్కగా వచ్చాయి అన్నారు.

**కార్తీ మాట్లాడుతూ..** మా అన్నయ్య చిత్రాల్లో మరో బెంచ్‌మార్క్ చిత్రం అవుతుంది. ఇద్దరు కవలల్లో ఒకరికి అన్నయ్య డబ్బింగ్ చెబితే, రెండో పాత్రకి నేను డబ్బింగ్ చెప్పాను. అన్నయ్య యాక్షన్ సన్నివేశాలకు నేను డబ్బింగ్ చెప్పడం థ్రిల్‌గా ఫీలయ్యాను అన్నారు.

**కాజోల్ మాట్లాడుతూ..** ఈ చిత్రంలో నటించడానికి అవకాశం ఇచ్చిన దర్శకుడు ఆనంద్‌గారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు, తమిళ్‌లో ఈ 'బ్రదర్స్' చిత్రం సూపర్‌హిట్ కావాలన్నారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ 'బ్రదర్స్' చిత్రం తెలుగు టాప్ టెన్ చిత్రాల్లో ఒకటిగా స్థానం దక్కుతుంది. నాలుగు సినిమాల్లో ఒక్కటిగా కాకుండా తెలుగులో సోలోగా దీపావళి ముందు రిలీజ్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది. రోబోలా 5 ఏళ్ళు కష్టపడ్డ స్క్రిప్ట్‌ని 5 సినిమాల్లో ఒక్కటి కారాదు అన్నారు.

**వి.వి. వినాయక్ మాట్లాడుతూ..** ఆర్టికల్ చదివి సినిమాకు స్క్రిప్ట్ తయా రు చేయడం చాలా కష్టం. నాకు తెలుసు. కె.వి. ఆనంద్, సూర్య అంటే నాకు అభిమానం. ఈ చిత్రం బెల్లంకొండ సురేష్‌కు పెద్ద హిట్ కావాలి అన్నారు.








PROUDLY CELEBRATING
ARUNDHATY MOVIES
50 DAYS
సుడిగాడు
ఒకే టికెట్ పై 100 సినిమాలు
భీమనేని శ్రీనివాస్ రావు చంద్రశేఖర్ డి.రెడ్డి వివేక్ కూచిభొట్ల
శ్రీ వసంత్
విజయ్ ఉలగనాథ్ గౌతంరాజు రామ్-లక్ష్మణ్ రఘు కులకర్ణి
ADITYA
U/A
dhani AELAY
















# ఎస్ రాయ్ క్రియేషన్స్ బ్యానర్‌పై సు

# మనోజ్ నందన్ హీరోగా తెరకెకు







**ఇంతకీ నువ్వెవరు' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

హీరోగా నాకు హీరోయిన్‌కు మల్టీ షేడ్స్ ఉంటాయి. మెడికల్ స్టూడెంట్‌గా పూర్తిస్థాయిలో మెడికల్‌కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో కథ నడుస్తుంది. నాకు సరికొత్త క్యారెక్టర్. పెర్ఫామెన్స్‌కు తగ్గ రోల్ చేస్తున్నాను. నాకు డాక్టర్ క్యారెక్టర్ అంటే చాలా ఇష్టం. ఇంత త్వరగా మెడికల్ విద్యార్థి పాత్ర పోషిస్తాను అని ఎప్పుడూ అనుకోలేదు. అయాం వెరీ హ్యాపీ.

**షేడ్స్ అంటే...**

ఈ చిత్రం మెడికల్ కాలేజీ నేపథ్యంలో జరిగే కూల్ లవ్‌స్టోరీ. కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, అండ్ యూత్ ఎంటర్‌టైనర్, సెంటిమెంట్. ఒక్క మాటలో చెప్పాలంటే నవరసాలు ఈ చిత్రంలో ఉంటాయి. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించే చిత్రంగా దర్శకుడు ప్రకాష్ గున్నమ్ తెరకెక్కిస్తున్నారు.

**ఈ చిత్రం షూటింగ్ ఏ ఏ ప్రదేశాల్లోజరగనుంది?**

మదనపల్లి, హైదరాబాద్, కర్నాటక పరిసర ప్రాంతాల్లో ఎవరూ ఇప్పటివరకు షూటింగ్ చేయని అందమైన లొకేషన్లలో షూటింగ్ జరపనున్నాం.

**చిత్రం ఎప్పుడు సెట్స్ మీదకు వస్తుంది?**

ప్రతీది పక్కా ప్లాన్‌తో ముందుకు కదులుతున్నాం. యువకులే కదా అని ఆవేశపడి ఏదో చేసే ఉద్దేశం లేదు. బౌండ్ స్క్రిప్ట్‌తో సెట్‌మీదకు వస్తున్నాం. అక్టోబర్ 11న మ్యూజిక్ రికార్డింగ్ జరుపుతున్నాం. ఆరు పాటలు ఈ చిత్రంలో ఉంటాయి. నవంబర్ మొదటి వారంలో సెట్స్ మీదకు వస్తున్నాం.

**కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్, ఫొటోగ్రఫి మీదేనా?**

అవునండి! కెమెరామెన్ బాలమురుగన్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేశాను. నాకు దర్శకత్వం అంటే ప్రాణం. కెమెరామెన్‌గా పనిచేస్తున్నా దర్శకులను, వారి స్టైయిల్‌ను పరిశీలిస్తూ వుండేవాడ్ని. అందమైన పదహారణాల తెలుగు కథను వ్రాసుకున్నాను. హీరో మనోజ్‌నందంకు సుధారాయ్ ముందుకు రావడం అన్నీ వెంట వె మీదకు రావడానికి ఇప్పుడు సిద్ధంగా వున్నాం.

**ఆర్టిస్టులు, టెక్నీషియన్లు కొత్తవారేనా?**

మా సినిమాకి కొత్త వారు కాదు. టా పనిచేస్తున్నారు. ప్రతీది కొత్తగా చెప్పాలనే తపన వుంది. సంగీత దర్శకుడు శంకర్ అందమైన పాటలు ఏ పాటకాపాట ప్రత్యేకంగా ఉంటుంది శంకర్‌కు. ఆలీ, ధనరాజ్, తాగుబోతు రమేష్, వేణు

**పాటల చిత్రీకరణ ఎప్పుడు?**

పాటల చిత్రీకరణ ఫారిన్‌లో ప్లాన్ ప్రదేశాలంటే అప్పుడే చెప్పలేం. షూటింగ్ సమాచారం అందిస్తాం.

**హీరోయిన్ గురించి?**

కథనుబట్టి ఇద్దరూ కూ అనుగ



సంగీత దర్శకుడు శంకర్ మాట్లాడుతూ.... దర్శకుడు రామ్‌ప్రకాష్ నా మీద నమ్మకంతో ఈ చిత్రానికి సంగీత దర్శకుడుగా అవకాశం ఇచ్చారు. చక్కని సంగీతాన్ని









# ...ధారాయ్ నిర్మాతగా, రామ్‌ప్రకాష్ గున్నం దర్శకత్వంలో ...క్కుతున్న ప్రేమ కావ్యం 'ఇంతకీ నువ్వెవరు'




చిన్న చిత్రాల హీరోగా కొత్త దర్శక నిర్మాతలకు అందగా, అందుబాటులో ఉంటూ చిత్రపరిశ్రమకు తనతోపాటు కొత్త సాంకేతిక నిపుణులను, నటులను పరిచయం చేస్తూ ఎదుగుతున్న యువ హీరో మనోజ్ నందం. 'ఒక రొమాంటిక్ క్రైం కథ' హిట్ చిత్రం తరువాత వరుసగా చిత్రాల్లో హీరోగా నటిస్తూ 7వ చిత్రంగా 'ఇంతకీ నువ్వెవరు' చిత్రానికి భిన్నమైన కథ, కథనంతో తెరకెక్కుతోంది. మనోజ్ లవర్‌బోయ్ ఇమేజ్‌తో మహిళా అభిమానులను సంపాదించుకుంటూ చిన్న నిర్మాతల హీరోగా ఎదుగుతున్నారు మనోజ్. మంచి హీరోగా చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక స్థానం కోసం తపన పడుతూ నిత్యం నటనను అభ్యసిస్తూ నటనే తపస్సుగా ఆరాధిస్తున్న మనోజ్ తన నూతన చిత్ర విశేషాల గురించి 'చిత్రాంజలి'తో తన మనసులోని విషయాలను పొలుపంచుకున్నారు మనోజ్.



...కథ నచ్చడం. నిర్మాత ...టనే జరిగిపోయి సెట్

...లెంటెడ్ టెక్నీషియన్లు ...మా టీమ్‌లో ప్రతి ఒక్కరికీ ...తీలను ఇచ్చారు. ఆరు ... మంచి తపన ఉంది ..., సీనియర్స్ ఉంటారు.

... చేస్తున్నాం. ఎక్కడ ఏ ...ప్రారంభం నాటికి పూర్తి

... ఇద్దరు హీరోయిన్లు. ...డా కొత్త వారే. కథకు ...ణంగా వారిని ఎంపిక ...చేశాం.

స్వరపరిచి వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.

ఆర్ట్ డైరెక్టర్ జి.నారాయణరావు మాట్లాడుతూ.. ప్రతి సన్నివేశం బాపుగీసిన బొమ్మలా అందంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. మన రాష్ట్రంలోని అందమైన సుందర ప్రదేశాల్లో షూటింగ్ జరిగేలా సన్నాహాలు చేస్తున్నాం. సహజసిద్ధమైన లొకేషన్లలో చిత్రీకరించే ఈ చిత్రం ప్రేమకావ్యంగా మనోజ్ కెరీర్‌లో నిలిచిపోతుంది అన్నారు.

మనోజ్‌నందం, సమత, అలీ, ధనరాజ్, తాగుబోతు రమేష్, మున్నా, వేణు, కోటిలయ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శంకర్, పాటలు: రాజగోపాల్, సాయిసునీల్, సతీష్, ఎడిటర్: భానునాగ్, ఆర్ట్ డైరెక్టర్: జి.నారాయణరావు, డిజైన్స్.



# ఎస్వీఆర్ మీడియా 'తుపాకి'



ఎస్వీఆర్ మీడియా బ్యానర్‌పై విజయ్, కాజల్ జంటగా ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో 'తుపాకి' చిత్రాన్ని తెలుగులోకి నిర్మాత శోభారాణి అనువదిస్తున్నారు. 75 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న 'తుపాకి' సినిమాని దీపావళికి ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధం చేస్తున్నారు. హరీష్ జైరాజ్ సంగీత సారథ్యంలో ఆరు పాటలు వినసొంపుగా అందించారు. కెమెరామెన్ సంతోష్‌శివన్ ప్రతి సన్నివేశాన్ని అందమైన దృశ్యంగా అందంగా చిత్రీకరించారు. భారీ అంచనాలతో తెలుగు, తమిళ భాషల్లో విడుదలవుతున్న చిత్రం ఇది. ఈ సందర్భంగా నిర్మాత శోభారాణి మాట్లాడుతూ ఎ.ఆర్. మురుగదాస్, హరీష్‌జైరాజ్, సంతోష్‌శివన్ కాంబినేషన్ అంటేనే మరో సంచలన విజయానికి నాంది. మురుగదాస్ దర్శకత్వం వహించిన ప్రతి చిత్రం సూపర్‌డూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. 'గజని' చిత్రం అన్ని భాషల్లోనూ సూపర్‌హిట్ అయిన చిత్రం అన్నారు. ముంబై నేపథ్యంలో భారీ బడ్జెట్, భారీ తారాగణంతో తెరకెక్కుతున్న 'తుపాకి' చిత్రం దీపావళికి రిలీజ్ చేస్తున్నాం. త్వరలో ఆడియో ఫంక్షన్‌ను ప్రముఖుల సమక్షంలో విడుదల చేస్తాం అన్నారు.



# నిత్యమీనన్ 'నిత్య' ఆడియో విడుదల



నిత్యమీనన్, రజితమీనన్ జోడీగా సువర్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై ఐ.వి. శశి దర్శకత్వంలో మళయాళంలో హిట్ చిత్రం 'వెల్లత్తూవల్'ను తెలుగులో 'నిత్య' పేరుతో టి.సుధాకర్, టి.కృష్ణమూర్తి సంయుక్తంగా నిర్మిస్తూ అనువదిస్తున్నారు. హీరో శ్రీహరి 'నిత్య' ఆడియోను ఆవిష్కరించి మొదటి సీడీని సాగర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ నిత్యమీనన్ మంచి నటి, అల్లరిపిల్ల కూడా. తెలుగులో ఆమె నటించిన 'అలామొదలైంది', 'ఇష్క్' సినిమాలా ఈ చిత్రం కూడా విజయవంతం కావాలి అన్నారు. సాగర్ మాట్లాడుతూ తమిళ్‌లో హిట్ అయినట్లే తెలుగులోనూ సక్సెస్ కావాలన్నారు. టి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ పాటలు బాగున్నాయి. చిత్రం కూడా విజయం సాధిస్తుంది అన్నారు. రమేష్‌ప్రసాద్, బంజారాహిల్స్ కార్పోరేటర్ భారతిలు సినిమా సక్సెస్ కావాలని ఆకాంక్షించారు.

# బిజి వెంచర్స్ ప్రొడక్షన్ నెం.5 ప్రారంభం



బి.జి. వెంచర్స్ బ్యానర్‌పై నూతన తారలతో రాజేష్ తడకల దర్శక నిర్మాతగా నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నెం.5' సత్యసాయినిగమాగమంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, షూటింగ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మల్కాపురం శివకుమార్ క్లాప్‌నివ్వగా దర్శకుడు రాజేష్ కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత మాట్లాడుతూ బాపూజీ జయంతి నాడే మా చిత్రం ప్రారంభించడం చాలా ఆనందంగా వుంది. నేటి యువత పోకడలను దృష్టిలో పెట్టుకుని ఫ్రెండ్స్ మధ్య జరిగే కథాంశంతో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నాం అన్నారు. మూడు నెలల్లో చిత్రాన్ని పూర్తిచేసి విడుదల చేస్తాం అన్నారు.

# 'వినురవేమ..' విశ్వదాభిరామ



గోల్డెన్ ఫిష్ ఎట్రాక్షన్స్ బ్యానర్‌పై మనోజ్‌నందం హీరోగా ఎస్.ఎస్. ధాకర్ దర్శకత్వంలో ఎం.విజయలక్ష్మి నిర్మాతగా నిర్మిస్తున్న 'వినురవేమ..' విశ్వదాభిరామ ఉప శీర్షికగా రామానాయుడు స్టూడియోలో లాంఛనంగా షూటింగ్‌ని ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్ క్లాప్‌నివ్వగా శ్రీనివాసరెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. దర్శకుడు సునీల్‌కుమార్‌రెడ్డి మొదటి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా **హీరో మనోజ్‌నందం మాట్లాడుతూ** మూడు రకాల కోణాలున్న వైవిధ్యమైన పాత్ర పోషిస్తున్నాను అన్నారు. **దర్శకుడు ధాకర్ మాట్లాడుతూ** అక్టోబర్‌లో షూటింగ్ ఆరంభించి ఖమ్మం, వరంగల్, భద్రాచలం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ పూర్తిచేస్తాం అన్నారు. సంగీత దర్శకుడు పూర్ణచంద్ర మాట్లాడుతూ ఈ చిత్రంలో గమ్మత్తయిన ట్విస్టులు ఉంటాయి అన్నారు. సినిమాలో రకరకాల షేడ్స్ ఉన్నాయి. దాన్నిబట్టి మంచి ఎమోషన్స్‌తో కూడిన సాంగ్స్ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తాయి అన్నారు. ఆరు పాటలు వినసొంపుగా ఉంటాయి అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: వై. నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: శ్రీనివాసరావు.

# కెబిఆర్ ప్రొడక్షన్స్ చిత్రం ప్రారంభం



డిజిక్వెస్ట్ సమర్పణలో కెబిఆర్‌ప్రొడక్షన్స్ పతాకంపై విజయధరన్, నక్షత్ర, స్నేహ జంటగా విజయ్ త్రిపురనేని దర్శకత్వంలో కిషోరి బసిరెడ్డి నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నెం.6' రామానాయుడు స్టూడియోలో ఘనంగా షూటింగ్ ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి డి.కె. అరుణ క్లాప్‌నివ్వగా, సి. కళ్యాణ్ కెమెరా స్విచాన్‌చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా **నిర్మాత బసిరెడ్డి మాట్లాడుతూ..** ఇప్పటివరకు మా బ్యానర్‌పై అవార్డు చిత్రాలు, కమర్షియల్ సినిమాలు నిర్మించాం. ఇప్పుడు వినోదం నేపథ్యంలో చిత్రాన్ని నిర్మిస్తున్నాం అన్నారు. అనుభవం ఉన్న సాంకేతిక నిపుణులతో ఈ చిత్రాన్ని చేస్తున్నాం. అక్టోబర్ నుండి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది అన్నారు. **దర్శకుడు విజయ్ మాట్లాడుతూ..** మంచి టెక్నీషియన్లతో చిత్రాన్ని చేస్తున్నాం. వాడు వీడు, శివపుత్రుడు చిత్రాల తరహాలో ఈ చిత్రం విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతుంది అన్నారు. రచయిత నివాస్ మాట్లాడుతూ ఎంతటి సోమరిపోతుకైనా, చెడ్డవాడికైనా భగవంతుడు ఒక అవకాశం ఇస్తాడు. ఆ అవకాశాన్ని సద్వినియోగపరచుకుంటే పైకి వస్తాడు. లేకపోతే పతనం అవుతాడు అన్నదే ఈ చిత్రకథాంశం. ఈచిత్రానికి సంగీత దర్శకుడు: సునీల్ కశ్యప్, సహనిర్మాత: పువ్వల శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: జోసెఫ్ విజయాకర్.

# 'ఫుల్ గ్యారంటీ'... నవ్వుకీ, లవ్వుకీ

రోహిత క్రియేషన్స్ బ్యానర్‌పై మనోజ్‌నందం, ప్రవీణ్ కాశ్మీరా, మంజులా రాథోడ్ ప్రధాన పాత్రలో బొత్స రామకృష్ణ దర్శకత్వంలో నల్లజర్ల వెంకన్న, ఆర్కే అడ్డాల, ఎస్. తాజ్‌బాషా నిర్మిస్తున్న 'ఫుల్ గ్యారంటీ'... దీనికి నవ్వుకీ, లవ్వుకీ ఉపశీర్షిక. ఈ చిత్రం అన్నపూర్ణ స్టూడియోలో లాంఛనంగా షూటింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా **నిర్మాత మాట్లాడుతూ** ఈ చిత్రం పూర్తిస్థాయిలో నవ్వులు పంచుతుంది అన్నారు. ఒకే షెడ్యూల్‌లో చిత్రాన్ని పూర్తిచేస్తామన్నారు. బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, ఎంఎస్ నారాయణ, కృష్ణభగవాన్ ప్రధాన తారాగణం. కెమెరా: వాసు, సంగీతం: చిన్నిచరణ్.



# నవంబర్ 14న 'వెతికా నేను నా ఇష్టంగా'



సన్‌సన్ క్రియేషన్స్ అండ్ తేజస్విని క్రియేషన్స్ బ్యానర్‌పై రాజేష్‌కుమార్, హేమంతి హీరో హీరోయిన్లుగా శేఖర్ భాషా దర్శకత్వంలో రాజేష్‌కుమార్, తిరుమలరావులు సంయుక్తంగా నిర్మించిన 'వెతికా నేను నా ఇష్టంగా' చిత్రం ఆడియో ఫంక్షన్ తాజ్‌డక్కన్‌లో ఘనంగా జరిగింది. వైఎస్ వివేకానందరెడ్డి ఆడియో సీడీని ఆవిష్కరించి మొదటి సీడీని తమ్మారెడ్డి భరద్వాజకు అందజేశారు. ఈ సందర్భంగా **దర్శకుడు శేఖర్ భాషా మాట్లాడుతూ** '90 శాతం చిత్ర నిర్మాణం పూర్తయింది. శ్రీశైలం, నంద్యాల, గోవా, హైదరాబాద్, నల్లమలలో అందమైన ప్రదేశాల్లో షూటింగ్ జరిపాం. ఓ అమ్మాయిని తొలిచూపులోనే ప్రేమించి ఆమెగురించి వెతికే క్రమంలో హీరో ఎదుర్కొనే సంఘటనలే చిత్ర కథాంశం. నవంబర్ 14న 300 థియేటర్లలో విడుదలయ్యేలా సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. నిర్మాత, **హీరో రాజేష్‌కుమార్ మాట్లాడుతూ** 'కథపై ఉన్న నమ్మకంతో నిర్మాతగా మారాను. దర్శకుడు శేఖర్ చక్కని ప్రేమకావ్యంగా తీర్చిదిద్దుతున్నారు. సంగీతం మాలిక్, సహ నిర్మాతలుగా అగ్నిపుత్రవర్మ, వేమ పూర్ణచంద్రశేఖరరావు, నిర్మాత పుప్పాల రమేష్, ఆర్పీ పట్నాయక్, గుప్త, రఘు కుంచె తదితరులు పాల్గొన్నారు.

# 'లక్కీ' చిత్రంలో నేను పాడిన పాట ఆఖరిది: శ్రీకాంత్



శ్రీకాంత్, మేఘనరాజ్ జంటగా రాజరాజేశ్వరి పిక్చర్స్ బ్యానర్‌పై జ్యోత్స్నరెడ్డి సమర్పణలో హరి దర్శకత్వంలో జి.శ్రీనివాసరెడ్డి నిర్మాతగా నిర్మించిన 'లక్కీ' చిత్రం ఆడియో కార్యక్రమం ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. బ్రహ్మానందం 'లక్కీ' ఆడియోను రిలీజ్‌చేసి మొదటి సీడీని హీరో శ్రీకాంత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా **శ్రీకాంత్ మాట్లాడుతూ** ఫ్యామిలీ ఓరియంటెడ్ సబ్జెక్ట్ ఇది. అమెరికాలో ఉన్న దర్శకుడు హరి ఫ్యామిలీ స్టోరీని ఎలా డీల్ చేయగలడా అనుకున్నాను. అద్భుతంగా తీశాడు. బౌండ్ స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని షూటింగ్ మొదలుపెట్టారు. కొత్త కాన్సెప్ట్ ఈ చిత్రం. ఆడవారి మనసులోని మాటలు ఒక వ్యక్తికి తెలిస్తే అతని పరిస్థితి ఎలా ఉంటుందో అన్నదే చిత్రకథాంశం. నటించినంత సులువుకాదు పాట పాడటం చాలా కష్టం. పాట బాగా లేకపోతే తీసేద్దాం అన్నాను. ఈ ఒక్కసారి మాత్రమే పాడాను. మళ్ళీ పాట పాడను. సాయికార్తీక్ 3 చిత్రాలు నాతో చేస్తున్నాడు. ఈ చిత్రం, పాటలు హిట్ అవుతాయి అన్నారు. **దర్శకుడు హరి మాట్లాడుతూ** 100 పైచిలుకు చిత్రాల్లో నటించిన శ్రీకాంత్‌తో నా తొలి చిత్రం నా లక్కీ. సాయికార్తీక్ మంచి పాటలు ఇచ్చారు. శ్రీనివాసరెడ్డిగారు నా చిత్రానికి నిర్మాత కావడం లక్కీ. టెక్నీషియన్లు అందరూ సహకరించారు. **నిర్మాత మాట్లాడుతూ** షూటింగ్ రోజే విడుదల డేట్ తెలిపాం. పక్కా ప్లానింగ్‌తో లక్కీ చిత్రాన్ని నిర్మించాం. అక్టోబర్ 11న చిత్రం విడుదలవుతుందని అన్నారు. ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి, శ్రీను వైట్ల, సాగర్, ప్రసన్నకుమార్, ఏవీఎస్, రోజాలు పాల్గొన్నారు.

# 'A వచ్చి B పై వాలె...' ఓపెనింగ్

సాయిరాంశంకర్, సురభి జంటగా హను సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై సుందర్ దర్శకత్వంలో రాజేష్‌కుమార్ నిర్మాతగా నిర్మిస్తున్న 'ఎ వచ్చి బిపై వాలె...' చిత్రం షూటింగ్ లాంఛనంగా అన్నపూర్ణ స్టూడియోలో జరిగింది. నిర్మాత తండ్రి డి. అప్పారావు మొదటి షాట్‌కి క్లాప్‌నివ్వగా, ప్రముఖ నిర్మాత కె.వి.వి. సత్యనారాయణ కెమెరా స్విచాన్ చేశారు. దామోదర సత్యనారాయణ గౌరవ దర్శకత్వం వహించారు. ఈసందర్భంగా..

**హీరో సాయిరాంశంకర్ మాట్లాడుతూ..** ఈ చిత్రం లవ్ ఎంటర్‌టైనర్. ఎ, బి అక్షరాలు కథకు సంబంధం ఉంటుంది. ఎ అంటే అవని, బి అంటే బాడీ. బొమ్మరిల్లు భాస్కర్ దగ్గర అసిస్టెంట్‌గా దర్శకుడు సుందరం పనిచేశారు. నిర్మాతలు రాజేష్‌కుమార్, కుమార్ రాజాలు హీరోగా నన్ను ఎంపిక చేసినందుకు థాంక్స్. మంచి పాయింట్‌తో తెరకెక్కించే ఈ చిత్రం నాకు కొత్తగా ఉంటుంది అన్నారు. **సహ నిర్మాత కుమార్‌రాజా మాట్లాడుతూ..** ఈ చిత్రం మాకు మూడోది. డిఫరెంట్ లవ్‌స్టోరీ. మాకు, మా సంస్థకు మంచి హిట్ చిత్రం అవుతుందని నమ్మకం వుంది. **సుకుమార్ మాట్లాడుతూ..** సుందర్ కాకినాడఅ బ్బాయి. భాస్కర్ వద్ద పనిచేశాడు. ఎక్కడ ఉన్నా నాకు టచ్‌లోనే ఉన్నాడు. సుందరం కథ చెప్పాడు. చాలా బాగుంది. దర్శకుడుగా సుందరానికి హిట్‌తోపాటు మంచి పేరు రావాలన్నారు.

**దర్శకుడు సుందరం మాట్లాడుతూ..** 18 ఏళ్ళుగా చిత్రపరిశ్రమలో ఉన్నాను. 6 ఏళ్ళు అసిస్టెంట్‌గా పనిచేశాను. ఏడాది నుండి కథ పట్టుకుని తిరుగుతున్నాను. నిర్మాత రాజేష్‌కుమార్‌కు కథ లైన్ చెప్పాను. నచ్చి ఈ చిత్రానికి దర్శకుడుగా అవకాశం ఇచ్చారు. సాయిరాం శంకర్‌కు లైన్ చెప్పాను. బాగుంది. టేస్ట్ ఉన్న నిర్మాత. కొత్త వారైనా ఫర్వాలేదు అన్నారు. టైటిల్ దగ్గరి నుండి కథ, కథనం వరకు ప్రతిది వెరైటీగా వుంటుంది. హీరోయిన్ సురభి ఢిల్లీ అమ్మాయి. 10 రోజుల తరువాత రెండు షెడ్యూల్స్‌లో చిత్రాన్ని పూర్తిచేస్తాం అన్నారు.



# 'ఒకే ఒక్క ఛాన్స్' షూటింగ్ పూర్తి



వినయ్ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై దిలీప్‌కుమార్ నిషాషా జంటగా వెల్డింగ్ శ్రీను దర్శకత్వంలో మోతుకూరి చిట్టిబాబునాయుడు నిర్మిస్తున్న 'ఒకే ఒక్క ఛాన్స్' చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం స్వర్ణక్క నేతృత్వంలో సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న **నాగబాబు మాట్లాడుతూ..** చిత్ర పరిశ్రమలోని 24 శాఖల వారు కష్టపడి చిత్రాన్ని ఎలా తయారు చేస్తారో, రిలీజ్ తర్వాత పైరసీకి వల్ల పరిశ్రమ ఎలాంటి పరిస్థితిని ఎదుర్కొంటోంది అనే కథాంశంతో తెరకెక్కుతోంది. ఇప్పటి పరిస్థితుల్లో విజయవంతం కావాల్సిన పనిలేదు. రిలీజ్ చేస్తే చాలు. దర్శకుడు శ్రీను శ్రమ ఫలించినట్లే అన్నారు. **దర్శకుడు వెల్డింగ్ శ్రీను మాట్లాడుతూ..** 'ఈ చిత్రాన్ని వినోదంతో పాటు మంచి పాయింట్‌తో తీస్తున్నాం. కమర్షియల్ సినిమా. మూడో వారంలో ఆడియోను రిలీజ్‌చేసి దీపావళికి సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సత్తిబాబు, ఎడిటర్: నందమూరి హరి, ఆర్ట్: నారాయణరెడ్డి, నిర్మాత: లోకేష్ కనికినేని, కథ–మాటలు– పాటలు– స్క్రీన్‌ప్లే– దర్శకత్వం: వెల్డింగ్ శ్రీను.

# అతడు.. ఆమె.. ఓ స్కూటర్'



పిరమిడ్ క్రియేషన్స్ బ్యానర్‌పై వెన్నెల కిషోర్, ప్రియాంక చాబ్రా జంటగా గంగారపు లక్ష్మణ్ దర్శకత్వంలో అమరేందర్‌రెడ్డి నిర్మాతగా నిర్మిస్తున్న 'అతడు.. ఆమె.. ఓ స్కూటర్' చిత్రం షూటింగ్ లొకేషన్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రముఖ దర్శకుల వద్ద 8 ఏళ్ళుగా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. నిర్మాత అమరేందర్‌రెడ్డి దర్శకునిగా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. జగదీష్‌చంద్ర స్టోరీ చెప్పారు. కథ వినగానే ఈ కథకు హీరో వెన్నెల కిషోర్‌అనుకున్నాను. మొదటి షెడ్యూల్ పూర్తయింది. ఈ నెల 15కి రెండో షెడ్యూల్ పూర్తవుతుంది. దసరా తరువాత పాటల చిత్రీకరణ చేస్తాం. తాగుబోతు రమేష్ ఒక పాట పాడాడు. చాలా బాగుంది. కామెడీ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీతో సినిమాకు వెళితే కడుపుబ్బ నవ్వుతారు అన్నారు. నిర్మాత మాట్లాడుతూ రచయిత చెప్పిన కథ నచ్చి వెన్నెల కిషోర్ హీరోగా సినిమా చేస్తున్నాం. నవంబర్‌లో ఆడియో రిలీజ్‌చేసి, డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. పాటలు : సురేష్ గంగుల, చందర్, జగదీష్‌చంద్ర, కైలాస్, ఫొటోగ్రఫి: రామరాజు, సంగీతం: చిన్నకృష్ణ

# ఆన్‌లైన్ పైరసీని రెండు వారాలు అరికట్టాం - శేఖర్ కమ్ముల



తెలుగు చిత్ర పరిశ్రమను పీడిస్తున్న పైరసీబారిన పడకుండా ఎంటర్‌సాఫ్ట్ సంస్థ సహకారంతో 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' చిత్రానికి రెండు వారాలపాటు నెట్‌మీద కనిపించలేదని దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. **పాత్రికేయుల సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ** సినిమా రిలీజ్ కాగానే నెట్‌లో దర్శనం ఇస్తూ చిత్రం కలెక్షన్లకు గండికొడుతున్నాయి. ఎంటర్‌సాఫ్ట్ సహకారంతో రెండు వారాలపాటు పైరసీని అరికట్టాం. సినిమా ఆన్‌లైన్‌లో వస్తే కలెక్షన్లు 30 శాతం నష్టం వస్తుందన్నారు. నెట్‌మీద మా సినిమా రాకుండా అరికట్టడంలో సక్సెస్ అయ్యాం అన్నారు. ఎంటర్‌సాఫ్ట్ సిఇఓ మోహన్‌గాంధీ మాట్లాడుతూ 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'తో పాటు 'జులాయి', 'ఈగ' సినిమాలపై పైరసీని యాంటీపైరసీ.ఇన్ అడ్డుకుంది అన్నారు. నకిలీ టొరెంట్లను అప్‌లోడ్ చేయడం ద్వారా పైరసీదారుల్ని తప్పుదోవ పట్టించడమే యాంటీపైరసీ.ఇన్ వ్యూహం. వెబ్‌సైట్లన్నింటికీ పైరేట్ హ్యాకర్ల బృందం చెక్ పెడుతుంది అన్నారు.

# ఆర్పీ పట్నాయక్‌కు పితృవియోగం

ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీపట్నాయక్ పితృ వియోగానికి గురయ్యారు. ఆయన తండ్రిగారైన సంగీతర దర్శకులు బగ్గాం జానకేశ్వరరావు మంగళవారం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా ఆయన నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన జానకేశ్వరరావుకు భార్య ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు గౌతమ్ పట్నాయక్. ఇటీవలె కెరటం సినిమాకు దర్శకత్వం వహించారు. ఇక రెండో కుమారుడైన ఆర్పీ పట్నాయక్ సంగీత దర్శకుడిగా ఖ్యాతిని ఆర్జించిన విషయం తెలిసిందే. మూడో కుమారుడు చంద్రమౌళి. సౌండ్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం హైదరాబాద్‌లో జానకేశ్వరరావు అంత్యక్రియలు జరిగాయి.

దర్శకులనే నటులుగా మార్చి పూర్తిస్థాయి చిత్రాన్ని నిర్మించాలన్న కోరిక, సాధ్యాసాధ్యాలు లెక్కచేయక 'అనైతికం' యండమూరి వీరేంద్రనాథ్ నవలను ప్రాణప్రతిష్ట చేయాలన్న తలంపుతో నంది ప్రొడక్షన్స్ బ్యానర్‌పై క్యారెక్టర్ నటులు, హీరోలు లేకుండా 15 మంది ప్రముఖ దర్శకులను నటులుగా, క్యారెక్టర్ ఆర్టిస్టులుగా చేసి నిర్మించారు నిర్మాత, రాజకీయ నేత మల్కాపురం శివకుమార్. క్వాలిటీ ప్రధానంగా, కథే హీరోగా నియంత్రణ లేని బడ్జెట్‌తో ప్రేమ్‌రాజ్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'ఆకాశంలో సగం' చిత్రం గతంలో శ్రీహరి హీరోగా నిర్మించిన 'భద్రాద్రి' సినిమాని మించిన సంతృప్తినిచ్చిందని, సమాజానికి మూలస్తంభాలైన భార్యాభర్తలకు చక్కని సందేశాన్నిచ్చే చిత్రం 'ఆకాశంలో సగం'. సగర్వంగా మహిళా లోకానికి అందిస్తున్న చిరుకానుక అంటున్నారు శివకుమార్. దీపావళికి విడుదలయ్యే ఈ చిత్రంలోని విశేషాలను 'చిత్రాంజలి'తో మనసులోని భావాలను పంచుకున్నారు.







# దర్శకత్వం వహించేవారే ఆడిపాడితే 'ఆకాశంలో సగం'

## - నిర్మాత మల్కాపురం శివకుమార్



**శివకుమార్‌గారు మా పాఠకులకు మీ పరిచయం కావాలి?**

నా పేరు మల్కాపురం శివకుమార్. వృత్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం. శ్రీహరి నా చిన్ననాటి మిత్రుడు. పెద్ద అన్నయ్యగా గౌరవిస్తాను. ఆయన స్ఫూర్తితోనే నంది ప్రొడక్షన్స్ బ్యానర్‌పెట్టి శ్రీహరి హీరోగా 'భద్రాద్రి' చిత్రాన్ని నిర్మించాను. డిస్ట్రిబ్యూటర్‌గా ఆ సినిమా ద్వారానే ప్రవేశించాను. నా రెండో చిత్రం 'ఆకాశంలో సగం'. నాలుగేళ్ళ గ్యాప్ తర్వాత నిర్మిస్తున్న సినిమా.

**సినిమా నిర్మాణంలో గ్యాప్ రావడానికి కారణం?**

2009 సాధారణ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పిఆర్‌పి ద్వారా పోటీచేశాను. వ్యాపారం వల్ల కూడా నాలుగేళ్ళు నిర్మాతగా గ్యాప్ వచ్చింది.

**దర్శకుడుగా ప్రేమ్‌రాజ్‌కు అవకాశం ఎలా వచ్చింది?**

యండమూరి వీరేంద్రనాథ్ నవల 'అనైతికం' కథను ప్రేమ్‌రాజ్ చెప్పాడు. నాకు బాగా నచ్చింది. మెసేజ్ ఉంది. ప్రేమ్‌రాజ్ దర్శకత్వంలో పరుచూరి బ్రదర్స్ మాటలు, యశోకృష్ణ సంగీతంతో 15 మంది దర్శకులతో 'ఆకాశంలో సగం'చిత్రం నిర్మించాం.

**'అనైతికం' కథ తీయడానికి కారణం?**

నంది ప్రొడక్షన్స్ బ్యానర్‌పై 'భద్రాద్రి' చిత్రం ద్వారా గ్రామానికి మెసేజ్ ఇచ్చాం. మలి చిత్రం కూడా మెసేజ్ ఉన్న చిత్రం తీయాలని అనుకున్నప్పుడు దర్శకుడు ఈ కథతో వచ్చాడు. ప్రతి కుటుంబంలో భార్యాభర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ చిత్రంలో చూపాం. భార్యాభర్తల సంబంధం ఎలా ఉండాలి అనేది ఈ చిత్ర కథాంశం. సమాజానికి మెసేజ్ ఇచ్చే చిత్రం.

**దర్శకులను నటులుగా మార్చారు?**

ప్రయోగం చేద్దాం అని చేశాం. దర్శకులు మా నంది ప్రొడక్షన్స్‌లో నటించడం మా అదృష్టం. సినిమా బాగా రావడానికి ప్రతి దర్శకుడు సహకరించి, సలహా, సూచనలు ఇస్తూ దోహదపడ్డారు. 15 మంది దర్శకులను నటులుగా మార్చాం. ఈ చిత్రం తరువాత ప్రొఫెషనల్‌గా మారతారు.

**సినిమా ఎంతవరకు వచ్చింది?**

సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిపాం. రామోజీ ఫిలిం సిటీ, బొంబాయి, ఆంధ్ర, కర్నాటక సరిహద్దులో ఇప్పటివరకు ఎవరూ షూటింగ్ చేయని దట్టమైన అడవిలో చిత్రీకరించాం.

**సినిమా బడ్జెట్?**

40 రోజుల్లో ప్రొడక్షన్ చేశాం. బడ్జెట్‌కన్నా క్వాలిటీకి ప్రాధాన్యతనిచ్చాం. సన్నివేశం డిమాండ్‌నుబట్టి ఖర్చుపెట్టాం.

**ఆడియో రిలీజ్ ఎప్పుడు?**

దసరాకి ఆడియో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. దీపావళికి అత్యధిక థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం.

**బిజినెస్ రెస్పాన్స్ ఎలా ఉంది?**

చాలా బాగుంది. ఏరియావైజ్‌గా డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ సంప్రదింపులు జరుపుతున్నారు.

**డైరెక్టర్ చెప్పిన కథకు న్యాయం చేశారా?**

చెప్పిన కథకంటే 10 రెట్లు బాగా తీశారు. రష్ చూశాను. చాలా బాగుంది. హ్యాపీ.

**సంగీత దర్శకుడి గురించి చెప్పండి?**

యశోకృష్ణ మంచి సంగీతాన్ని ఇచ్చారు. 5 పాటలు సుద్దాల అశోక్‌తేజ వ్రాశారు. సాంగ్స్ సూపర్‌హిట్ అవుతాయన్న నమ్మకం వుంది.

**భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

వరుసగా మెసేజ్ ఇచ్చే చిత్రాలను నిర్మిస్తాను. పోసాని కృష్ణమురళితో సినిమా వుంటుంది. కథాచర్చలు జరుగుతున్నాయి. అవకాశం కలసివస్తే శ్రీహరి హీరోగా మంచి కథతో సినిమా నిర్మిస్తా.

**ఈ చిత్రంలో నటించిన దర్శకుల పేర్లు చెప్పండి?**

రవిబాబు, చంద్రమహేష్, కాశీవిశ్వనాధ్, పోసాని కృష్ణమురళి, పరుచూరి వెంకటేశ్వరరావు, వీరు పోట్ల, వి.ఎన్. ఆదిత్య, కాదంబరి కిరణ్, బడి సాంబశివరావు, సాగర్, శివనాగు, సంతోష్ పార్లవార్, భారతి గణేషన్, శివాజీ తదితరులు ఈ చిత్రంలో నటించారు.





## పూరికి లైటర్‌ను బహూకరించిన బండ్ల గణేష్



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌కి అగ్రనిర్మాత బండ్ల గణేష్ 44 లక్షల రూపాయల విలువ గల ఒక లైటర్‌ను బహుమానంగా ఇచ్చి టాక్ ఆఫ్ దిఇండస్ట్రీ అయ్యారు. 1455 వజ్రాలు పొదిగిన ఈ లైటర్ చాలా రేర్ గిఫ్ట్‌గా చెప్పవచ్చు. ఇంత విలువైన గిఫ్ట్ పూరికి ఇవ్వడం వెనుక రీజన్ ఏమిటని బండ్ల గణేష్‌ని అడగ్గా.. 'పూరి జగన్నాథ్‌గారికి ప్రజంట్‌చేసిన ఈ గిఫ్ట్ చాలా చిన్నదని నా అభిప్రాయం. ఈ గిఫ్ట్‌తో పోలిస్తే ఆయన విలువ చాలా ఎక్కువ. పూరిగారి బర్త్‌డేకి ఈ గిఫ్ట్ ఇవ్వాల్సింది. కానీ, ఈ లైటర్ రెడీ కావడానికి ఇంతకాలం పట్టింది. అందుకే ఇప్పుడు ఇవ్వడం జరిగింది' అన్నారు.

## హిట్‌కోసం 'దేనికైనా రెడీ': విష్ణు మంచు



విష్ణు మంచు, హన్సిక జంటగా 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆరియానా, వివియానా సమర్పణలో జి.నాగేశ్వరరెడ్డి దర్శకత్వంలో డా. మోహన్‌బాబు నిర్మిస్తున్న 'దేనికైనా రెడీ' చిత్రం ఆడియో ఆవిష్కరణ గంధర్వమహల్ సెట్‌లో ఘనంగా జరిగింది. హాస్యనటుడు బ్రహ్మానందం ఆడియో సీడీని ఆవిష్కరించి తొలి సీడీని మోహన్‌బాబుకు అందజేశారు. **ఈ సందర్భంగా మోహన్‌బాబు మాట్లాడుతూ** నన్ను ప్రేమించి, ఆరాధించే అభిమానులు అంటే ప్రాణం. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, ఆరోజు తన సంపాదన కూడా పోగొట్టుకుని థియేటర్‌లో బ్యానర్లు కట్టేవాళ్ళే నిజమైన అభిమానులు. వారిచేతే మా 'దేనికైనా రెడీ' చిత్రం పాటలను ఆవిష్కరించాలని విష్ణుకి చెబితే బాగుంది డాడీ అలాగే చేద్దాం అన్నాడు. బివిఎస్ రవి అందించిన కథను దర్శకుడు నాగేశ్వరరెడ్డి అత్యద్భుతంగా తెరకెక్కించారు. హాస్యచిత్రంగా ఇలా కూడా మలచవచ్చా అని సినిమా చూసిన తరువాత అనిపించింది. పాటలు ఆరు బాగున్నాయి. చక్రి, యువన్ శంకర్‌రాజా ఇద్దరూ చక్కని స్వరాలు ఇచ్చారు. ఈ చిత్రం విష్ణు కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలవాలన్నారు. **సంగీత దర్శకుడు చక్రి మాట్లాడుతూ** మోహన్‌బాబుగారి బ్యానర్‌లో పనిచేయడమే అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి పాట ప్రేక్షకులను రంజింప చేయాలని, చిత్రం సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. **విష్ణు మంచు మాట్లాడుతూ** 'ఢీ' చిత్రం హిట్ తరువాత మళ్ళీ ఎంటర్‌టైనర్ మూవీ చేయాలని ఈ చిత్రం ప్రారంభించాం. మా రచయితలు కథ, కథనం చాలా చక్కగా తయారుచేశారు. కష్టపడ్డారు. సినిమా చూస్తే మేము ఎంత కష్టపడి ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని ప్రేక్షకులకు అందించాం అని తెలుస్తుంది. ఈ చిత్రానికి చక్రి, యువన్‌శంకర్‌రాజాలు ఇద్దరూ సంగీత స్వరాలను అందించారు. పాటలు బాగా వచ్చాయి. నాగేశ్వరరెడ్డి ఎంత కష్టపడ్డారో సినిమా రిలీజ్ తరువాత తెలుస్తుంది. **దర్శకుడు నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ** 'జగదేకవీరుడు' చిత్రంలోని శివశంకరీ పాటను రీమేక్ చేద్దాం అనుకున్నాం. చివరి వరకు స్క్రిప్ట్ వర్క్‌లో మోహన్‌బాబుగారు కూడా ఉన్నారు. సంగీత దర్శకుడుగా చక్రి, మరో దర్శకుడిచేత ఒక పాటను స్వరపరిచే అవకాశం ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు.

## 'రొటీన్ లవ్‌స్టోరీ' ట్రైలర్ విడుదల





వర్కింగ్ డ్రీమ్ ప్రొడక్షన్‌బ్యానర్‌పై సందీప్‌కిషన్, రెజీనా కెసాండ్రా జోడీగా ప్రవీణ్ సత్తారు దర్శకుడుగా చాణక్య బూనేటి నిర్మిస్తున్న 'రొటీన్ లవ్‌స్టోరీ' చిత్రం ట్రైలర్, పోస్టర్లను హీరోయిన్ తాప్సీ ఆవిష్కరించారు. **ఈ సందర్భంగా దర్శకుడు ప్రవీణ్ మాట్లాడుతూ** అమ్మాయి అబ్బాయి ప్రేమలో పడి వారి మధ్య పొరపొచ్చాలు రావడం, మళ్ళీకలవడం అనేది ప్రతి జంటలో రొటీన్‌గా జరిగే కథ. అందుకే మా చిత్రానికి 'రొటీన్ లవ్‌స్టోరీ' అని పేరుపెట్టాం. కథ, కథనం ఆసక్తికరంగా ఉంటుంది. ఇది లాజికల్ రొటీన్ లవ్ స్టోరీ అన్నారు. **హీరో సందీప్ మాట్లాడుతూ** ఈ చిత్రంలో లవర్‌బోయ్‌గా నటిస్తున్నాను అన్నారు. నిర్మాత చాణక్య మాట్లాడుతూ అక్టోబర్ రెండో వారంలో ఆడియో, నవంబర్‌లో సినిమాను విడుదల చేస్తాం అన్నారు.

## 'గుండెల్లో గోదారి'లో తాప్సీ స్టిల్స్ వేరే సినిమాకు వాడారు - లక్ష్మీప్రసన్న





తెలుగు, తమిళ భాషల్లో ఆది పినిశెట్టి, సందీప్‌కిషన్, మంచు లక్ష్మీప్రసన్న, తాప్సీ ప్రధాన పాత్రధారులుగా మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నాగేంద్రకుమార్ దర్శకత్వంలో లక్ష్మీప్రసన్న నిర్మిస్తున్న 'గుండెల్లో గోదారి' చిత్రంలోని తాప్సీ స్టిల్స్‌ను తమిళ్‌లో విడుదల కానున్న 'పుధువై మానగరం' అనే డబ్బింగ్ చిత్రం పోస్టర్‌లో వాడారు. దీనిపై స్పందించిన లక్ష్మీప్రసన్న తమిళ నిర్మాతల మండలికి ఫిర్యాదు చేశాం. లీగల్‌గా నిర్మాతపై చర్యలు తీసుకుంటాం అని లక్ష్మీప్రసన్న మంచు అన్నారు. పాత్రికేయుల సమావేశంలో ఆమె పైవిధంగా స్పందించి మాట్లాడారు. మా సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్‌లో సిజి వర్క్ జరుగుతోంది. రెండు వారాల్లో ఆడియో విడుదల చేసి , నవంబర్‌లో చిత్రాన్ని విడుదలకు ప్లాన్ చేస్తున్నాం అని అన్నారు. ఇళయరాజాగారు ఆరు పాటలు అందించారు. సినిమా విడుదలైన తర్వాత డబ్బులు ఇవ్వమని పారితోషికం తీసుకోలేదు. నాన్నగారిమీద ఉన్న గౌరవంతో ఒక రూపాయి కూడా తీసుకోకుండా చక్కని సంగీతాన్ని ఇచ్చారు. 'గుండెల్లో గోదారి' చిత్రం స్టిల్స్‌ను ఓ స్ట్రేటజీతో విడుదల చేస్తున్నాం. తమిళ్‌లో డబ్బింగ్ అవుతున్న చిత్రాలకు పబ్లిసిటీకి వాడుకోవడం దొంగతనంకన్నా ఘోరం అన్నారు. ఈ చిత్రం కోసం 200 గుడిసెల సెట్ వేశాం. బెలూన్ లైట్లను వాడాం. దివిసీమ ఉప్పెన ఆధారంగా నిర్మించిన చిత్రం ఇది. సందీప్ మాట్లాడుతూ బన్నీ, ఆర్య, రవితేజ సింధూరం, అంతఃపురం చేసిన పాత్రలు ఈ సినిమాలో నా పాత్ర మిక్స్ చేసినట్లు ఉంది. 1980 సినిమాను చూసినట్లు గుండెల్లోగోదారి అనిపిస్తుంది. తాప్సీ మాట్లాడుతూ ఈ చిత్రం విడుదల తర్వాత నన్ను అందరూ తెలుగు అమ్మాయి అంటారు అన్నారు.

## 'రేస్' రెండు పాటలు మినహా చిత్రం పూర్తి

విక్రమ్, కార్తీక్, భరత్‌కిషోర్ హీరోలుగా ఆనంద్ సినీచిత్ర బ్యానర్‌పై రమేష్ రాపర్తి దర్శకత్వంలో అన్నే రవి నిర్మిస్తున్న 'రేస్' చిత్రం రెండు పాటలు మినహా చిత్రం షూటింగ్ పూర్తయింది. **ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో నిర్మాత అన్నే రవి మాట్లాడుతూ** బ్యాచిలర్ పార్టీకి బ్యాంకాక్ వెళ్ళిన కొంతమంది కుర్రాళ్ళకు కొన్ని సంఘటనలు ఎదురవుతాయి. అక్కడ ఏమి జరిగింది, వారి జీవితాలు ఎలాంటి మలుపు తిప్పుతాయి అనే కథాంశంతో చిత్రం తయారవుతోంది అన్నారు. **హీరో విక్రమ్ మాట్లాడుతూ** ఏడాదిన్నర లేటు అయినా మంచి సినిమాతో మీ ముందుకు వస్తున్నాం. వినోదాత్మకంగా చివరదాకా సాగే చిత్రం అన్నారు. దర్శకుడు రమేష్ మాట్లాడుతూ మంచి టీమ్‌తో చక్కని చిత్రాన్ని మీకు అందిస్తున్నాం. మ్యూజిక్ బాగా వచ్చింది. బ్యాంకాక్‌కు వెళ్ళి మూడు రోజులపాటు పాటలు షూటింగ్ చేస్తాం. ఈ చిత్రానికి కెమెరా: మురళి, డైలాగ్స్: శేఖర్.





# చిత్రాంజలి కలెక్షన్స్

## గుంటూరు

### శిరిడిసాయి

| | | 20 రోజుల గ్రాస్ | 20 రోజుల షేర్ |
|---|---|---|---|
| గుంటూరు | కృష్ణమహల్ | 13,40,234 | 7,67,933 |
| గుంటూరు | బాలీవుడ్ | 4,92,998 | 2,28,393 |
| తెనాలి | వేద | 7,20,914 | 4,89,058 |
| ఒంగోలు | శ్రీదేవి | 16,90,789 | 10,89,011 |
| చిలకలూరిపేట | విజయభాస్కర్ | 5,91,093 | 4,17,109 |
| వినుకొండ | కీర్తి | 4,50,644 | 2,29,394 |
| మంగళగిరి | ఊర్వశి | 20 రోజుల గ్రాస్ | 4,47,550 |
| పిడుగురాళ్ళ | జయలక్ష్మి | 19 రోజుల గ్రాస్ | 3,26,533 |
| అద్దంకి | శ్రీరామ | 19 రోజుల గ్రాస్ | 4,20,266 |
| నర్సరావుపేట | శారదాంబ | 18 రోజుల గ్రాస్ | 7,58,772 |

### రెబల్

| | | | |
|---|---|---|---|
| గుంటూరు | నాజ్అప్సర | 3 రోజుల గ్రాస్ | 1,91,956 |
| గుంటూరు | నాజ్‌డీలక్స్ | 3 రోజుల గ్రాస్ | 3,54,048 |
| తెనాలి | సంగమేశ్వర | 3 రోజుల గ్రాస్ | 1,28,198 |
| తెనాలి | మినిసంగమేశ్వర | 3 రోజుల గ్రాస్ | 1,24,072 |
| తెనాలి | లక్ష్మి | 3 రోజుల గ్రాస్ | 1,99,375 |
| తెనాలి | స్వరాజ్ | 3 రోజుల గ్రాస్ | 1,36,008 |
| తెనాలి | వీనస్ | 3 రోజుల గ్రాస్ | 1,90,725 |
| చీరాల | సురేష్ | 3 రోజుల గ్రాస్ | 4,15,358 |

### జులాయి

| | | 50 రోజుల గ్రాస్ | 50 రోజుల షేర్ |
|---|---|---|---|
| గుంటూరు | సరస్వతి | 33,45,748 | 19,13,267 |

### అవును

| | | 7 రోజుల గ్రాస్ | 7 రోజుల షేర్ |
|---|---|---|---|
| గుంటూరు | మెట్రోడీలక్స్ | 5,76,518 | 3,97,031 |
| గుంటూరు | సినీస్క్వేర్ | 3,95,216 | 2,69,285 |
| తెనాలి | శ్రీలక్ష్మి | 2,69,690 | 1,98,143 |
| ఒంగోలు | తులసీరాం | 2,68,726 | 1,62,252 |
| చిలకలూరిపేట | మంగ | 1,11,255 | 61,205 |
| నర్సరావుపేట | ఈశ్వర | 1,54,703 | 94,153 |
| **జిల్లా ఫస్ట్‌వీక్ టోటల్** | | **17,76,108** | **11,82,069** |

### సుడిగాడు

| | | 35 రోజుల గ్రాస్ | 35 రోజుల షేర్ |
|---|---|---|---|
| గుంటూరు | పల్లవిడీలక్స్ | 23,78,556 | 15,26,721 |
| తెనాలి | సంగమేశ్వర | 12,55,336 | 8,53,425 |
| చీరాల | సురేష్ | 6,94,608 | 4,63,741 |
| ఒంగోలు | బివిఎస్ | 35 రోజుల గ్రాస్ | 19,29,008 |

### వెన్నెల 1 1/2

| | | | |
|---|---|---|---|
| గుంటూరు | టాలీవుడ్ | 7 రోజుల గ్రాస్ | 1,79,691 |
| గుంటూరు | శివ | 7 రోజుల గ్రాస్ | 2,40,274 |
| తెనాలి | శ్రీప్రియ | 7 రోజుల గ్రాస్ | 99,280 |
| ఒంగోలు | సాయిసరోజ్ | 7 రోజుల గ్రాస్ | 1,72,526 |
| చిలకలూరిపేట | కృష్ణ | 7 రోజుల గ్రాస్ | 58,869 |

### చారులత

| | | | |
|---|---|---|---|
| తెనాలి | మినిసంగమేశ్వర | 7 రోజుల గ్రాస్ | 74,516 |
| గుంటూరు | వెంకటకృష్ణ | 7 రోజుల గ్రాస్ | 1,68,736 |

### శ్రీమన్నారాయణ

| | | | |
|---|---|---|---|
| గుంటూరు | నాజ్‌డీలక్స్ | 25రోజుల గ్రాస్ | 13,34,972 |
| గుంటూరు | నాజ్ (లేట్‌రన్) | 28 రోజుల గ్రాస్ | 4,47,176 |

### ఓకే ఓకే

| | | | |
|---|---|---|---|
| గుంటూరు | నాజ్అప్సర | 25 రోజుల గ్రాస్ | 6,89,832 |
| గుంటూరు | నాజ్అప్సర | 28 రోజుల గ్రాస్ | 7,25,296 |

### రెబల్

| | | | |
|---|---|---|---|
| గుంటూరు | భాస్కర్‌డీలక్స్ | 6 రోజుల గ్రాస్ | 5,78,276 |
| గుంటూరు | నాజ్ | 6 రోజుల గ్రాస్ | 6,71,248 |
| గుంటూరు | నాజ్అప్సర | 3 రోజులు గ్రాస్ | 1,91,956 |
| గుంటూరు | టాలీవుడ్ | 6 రోజుల గ్రాస్ | 3,35,200 |
| గుంటూరు | గౌరీశంకర్ | 4 రోజుల గ్రాస్ | 3,89,598 |
| గుంటూరు | శివ | 6 రోజుల గ్రాస్ | 4,87,452 |
| గుంటూరు | హరిహర్ | 6 రోజుల గ్రాస్ | 4,07,980 |
| గుంటూరు | స్వామి | 6 రోజుల గ్రాస్ | 5,12,774 |
| గుంటూరు | సినీస్క్వేర్ | 6 రోజుల గ్రాస్ | 3,80,752 |
| గుంటూరు | హాలీవుడ్ | 6 రోజుల గ్రాస్ | 3,91,864 |
| తెనాలి | సంగమేశ్వర | 6 రోజుల గ్రాస్ | 2,68,634 |
| తెనాలి | లక్ష్మి | 6 రోజుల గ్రాస్ | 3,40,981 |
| తెనాలి | వీనస్ | 6 రోజుల గ్రాస్ | 3,30,504 |
| తెనాలి | స్వరాజ్ | 3 రోజుల గ్రాస్ | 1,36,008 |
| తెనాలి | మినిసంగమేశ్వర | 4 రోజుల గ్రాస్ | 2,11,902 |
| ఒంగోలు | గోరంట్ల కాంప్లెక్స్ | 6 రోజుల గ్రాస్ | 12,12,126 |
| ఒంగోలు | రత్న | 6 రోజుల గ్రాస్ | 6,82,848 |
| ఒంగోలు | సత్యం | 5 రోజుల గ్రాస్ | 7,23,588 |
| నర్సరావుపేట | శారదాంబ | 6 రోజుల గ్రాస్ | 5,40,480 |
| నర్సరావుపేట | చిత్రాలయ | 6 రోజుల గ్రాస్ | 4,56,533 |
| నర్సరావుపేట | లక్ష్మీనరసింహ | 6 రోజుల గ్రాస్ | 3,60,240 |
| చిలకలూరిపేట | విశ్వనాథ్ | 6 రోజుల గ్రాస్ | 3,20,426 |
| చిలకలూరిపేట | కృష్ణమహల్ | 6 రోజుల గ్రాస్ | 4,96,670 |
| చిలకలూరిపేట | వెంకటేశ్వర | 4 రోజుల గ్రాస్ | 2,60,458 |
| చీరాల | సురేష్ | 6 రోజుల గ్రాస్ | 7,04,066 |
| మంగళగిరి | అన్నపూర్ణ | 6 రోజుల గ్రాస్ | 3,28,802 |
| మంగళగిరి | విజయ | 6 రోజుల గ్రాస్ | 2,00,875 |
| మంగళగిరి | ఊర్వశి | 3 రోజుల గ్రాస్ | 1,48,846 |
| రేపల్లె | పద్మావతి | 6 రోజుల గ్రాస్ | 5,89,545 |
| సత్తెనపల్లి | శ్రీనివాస | 6 రోజుల గ్రాస్ | 4,64,871 |
| సత్తెనపల్లి | లక్ష్మి | 1 రోజు గ్రాస్ | 49,401 |
| మాచర్ల | వెంకటేశ్వర | 6 రోజుల గ్రాస్ | 6,44,714 |
| వినుకొండ | అరుణ | 6 రోజుల గ్రాస్ | 5,44,563 |
| వినుకొండ | కీర్తి | 3 రోజుల గ్రాస్ | 2,77,584 |
| పిడుగురాళ్ళ | గంగ | 6 రోజుల గ్రాస్ | 7,29,434 |
| పిడుగురాళ్ళ | జయలక్ష్మి | 1 రోజు గ్రాస్ | 38,115 |
| అద్దంకి | సత్యనారాయణ | 6 రోజుల గ్రాస్ | 4,21,057 |
| పొన్నూరు | పివిఎస్ | 6 రోజుల గ్రాస్ | 4,26,404 |
| బాపట్ల | శ్రీనివాస | 6 రోజుల గ్రాస్ | 3,13,545 |
| టంగుటూరు | అప్సర | 6 రోజుల గ్రాస్ | 3,12,627 |
| యడ్లపాడు | జయలక్ష్మి | 6 రోజుల గ్రాస్ | 3,03,734 |
| రేవేంద్రపాడు | విజయలక్ష్మి | 6 రోజుల గ్రాస్ | 1,67,900 |
| ప్రత్తిపాడు | మారుతి | 6 రోజుల గ్రాస్ | 1,11,535 |
| పెదనందిపాడు | సాయిప్రకాష్ | 6 రోజుల గ్రాస్ | 1,19,739 |
| ఇంకొల్లు | రామకృష్ణ | 6 రోజుల గ్రాస్ | 2,13,013 |
| దాచేపల్లి | తిరుమల | 6 రోజుల గ్రాస్ | 1,20,204 |
| చెరుకుపల్లి | బాలాజీ | 6 రోజుల గ్రాస్ | 1,70,677 |
| భట్టిప్రోలు | పార్వతి | 6 రోజుల గ్రాస్ | 1,34,493 |
| పర్చూరు | భాస్కర్ | 6 రోజుల గ్రాస్ | 1,11,697 |
| కారంపూడి | రాధాకృష్ణ | 6 రోజుల గ్రాస్ | 71,660 |
| చేబ్రోలు | శ్రీమంత్ | 6 రోజుల గ్రాస్ | 1,49,705 |
| తుళ్ళూరు | తులసి | 6 రోజుల గ్రాస్ | 65,932 |
| క్రోసూరు | శ్రీనివాస | 6 రోజుల గ్రాస్ | 1,73,064 |
| అచ్చంపేట | శివ | 6 రోజుల గ్రాస్ | 1,52,175 |

- జి.ఎన్.ఆర్.చౌదరి

## ఈస్ట్ గోదావరి

### లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్

| | | | |
|---|---|---|---|
| రాజమండ్రి | అశోక | 15 రోజుల గ్రాస్ | 17,10,318 |
| కాకినాడ | దేవిమల్టీప్లెక్స్ | 15 రోజుల గ్రాస్ | 18,18,669 |
| అమలాపురం | రమా | 15 రోజుల గ్రాస్ | 5,00,980 |
| మండపేట | సప్తగిరి | 15 రోజుల గ్రాస్ | 2,75,494 |
| పిఠాపురం | సత్య | 15 రోజుల గ్రాస్ | 2,89,402 |
| పెద్దాపురం | రాజరాజేశ్వరి | 15 రోజుల గ్రాస్ | 1,51,835 |
| సామర్లకోట | సత్యకృష్ణ | 15 రోజుల గ్రాస్ | 2,15,568 |
| జగ్గంపేట | కృష్ణవేణి | 15 రోజుల గ్రాస్ | 1,73,499 |
| ద్రాక్షారామ | భీమేశ్వర | 15 రోజుల గ్రాస్ | 1,24,014 |
| తాటిపాక | శ్రీనివాస | 15 రోజుల గ్రాస్ | 2,47,882 |
| మల్కీపురం | సత్యజ్యోతి | 15 రోజుల గ్రాస్ | 1,53,222 |
| రావులపాలెం | పద్మశ్రీ | 15 రోజుల గ్రాస్ | 2,39,984 |
| కొత్తపేట | సత్య | 15 రోజుల గ్రాస్ | 1,13,647 |

### అవును

| | | | |
|---|---|---|---|
| రాజమండ్రి | సూర్య కాంప్లెక్స్ | 10 రోజుల గ్రాస్ | 7,49,218 |
| కాకినాడ | ఆనంద్ | 10 రోజుల గ్రాస్ | 6,76,350 |
| అమలాపురం | శేఖర్ | 10 రోజుల గ్రాస్ | 1,14,407 |

### షిరిడిసాయి

| | | | |
|---|---|---|---|
| రాజమండ్రి | గీతఅప్సర | 21 రోజుల గ్రాస్ | 15,31,072 |
| కాకినాడ | పద్మప్రియ | 21 రోజుల గ్రాస్ | 13,76,392 |
| అమలాపురం | వెంకటరమణ | 21 రోజుల గ్రాస్ | 8,25,700 |
| మండపేట | కృష్ణ | 21 రోజుల గ్రాస్ | 4,52,296 |
| తాటిపాక | అన్నపూర్ణ | 21 రోజుల గ్రాస్ | 2,81,809 |
| మల్కీపురం | పద్మజ | 21 రోజుల గ్రాస్ | 2,25,918 |
| ముమ్మిడివరం | శ్రీదేవి | 21 రోజుల గ్రాస్ | 1,78,317 |
| రామచంద్రాపురం | అన్నపూర్ణ | 21 రోజుల గ్రాస్ | 4,21,620 |
| ద్రాక్షారామ | శ్రీలక్ష్మి | 21 రోజుల గ్రాస్ | 3,29,677 |
| రావులపాలెం | వెంకటేశ్వర | 21 రోజుల గ్రాస్ | 3,76,285 |
| కొత్తపేట | లక్ష్మీనారాయణ | 21 రోజుల గ్రాస్ | 1,81,079 |
| పిఠాపురం | పూర్ణ | 21 రోజుల గ్రాస్ | 5,37,353 |
| పెద్దాపురం | శోభ | 21 రోజుల గ్రాస్ | 3,92,379 |
| జగ్గంపేట | నాగేశ్వర | 21 రోజుల గ్రాస్ | 2,80,685 |
| ఏలేశ్వరం | వెంకటసూర్య | 21 రోజుల గ్రాస్ | 1,94,920 |
| ధవళేశ్వరం | దుర్గా | 21 రోజుల గ్రాస్ | 1,64,463 |
| అనపర్తి | సూర్యశ్రీ | 21 రోజుల గ్రాస్ | 1,82,794 |
| జి.మామిడాడ | శ్రీనివాస | 21 రోజుల గ్రాస్ | 1,76,059 |
| తుని | వీర్రాజు | 21 రోజుల గ్రాస్ | 3,71,700 |

## 12న వస్తున్న 'రైల్వేస్టేషన్'



మాస్టర్ తుహిన ఫిలింస్ సమర్పణలో లక్ష్మీకృష్ణ పతాకంపై శివ, సందీప్, జయంత్ మొదలగు వారు నటీనటులుగా తెరకెక్కిన చిత్రం 'రైల్వేస్టేషన్'. దిగ్గజ దర్శకుల సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేసిన కృష్ణమాయ ఈ సినిమాకు దర్శకుడు. ఈ చిత్రం అక్టోబర్ 12న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కృష్ణమాయ మాట్లాడుతూ 'ఇన్నేళ్ళ నా ఆర్ట్ డైరెక్షన్ అనుభవంతో ప్రజంట్ మాస్ యూత్ మెచ్చే విధంగా తీసిన వెరైటీ చిత్రం 'రైల్వేస్టేషన్'. ఒక్క మాస్‌కే కాక అన్నివర్గాల ప్రేక్షకులకు అమితంగా నచ్చే పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కిన చిత్రమిది. ఇప్పటికే ఈ చిత్రంలోని ఐదు పాటలు సూపర్‌హిట్‌గా నిలిచాయి. ఓ మంచి మెసేజ్ ఓరియంటెడ్ లవ్‌స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్ ప్రేక్షకులందరి మెప్పు పొందడానికి ఈ నెల 12న వస్తోంది. తప్పకుండా ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాము' అన్నారు. చిత్ర సమర్పకులు బాసింశెట్టి వీరబాబు మాట్లాడుతూ 'ఈ చిత్రానికి కృష్ణమాయగారు తయారు చేసుకున్న కథ ఎంతగానో నచ్చింది. అలాగే ఈ చిత్రంలోని పాటలు, డాన్స్‌లు విపరీతంగా నచ్చాయి. అందుకే ఈ చిత్రాన్ని స్వయంగా పంపిణీ చేసే బాధ్యతలను తీసుకున్నాను. ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్ అంతటా ఈ నెల 12న విడుదల చేస్తున్నాము. తప్పకుండా ప్రేక్షకులు మెచ్చే మంచి చిత్రం అవుతుందని, అలాగే సూపర్‌హిట్ చిత్రంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను' అన్నారు.

## డిటిఎస్ మిక్సింగ్‌లో 'చాణక్యుడు'

సాయి శ్రీనివాసా ప్రొడక్షన్స్ పతాకంపై జి.శ్రీనివాస్ దర్శకత్వంలో తనీష్, ఇషితా దత్తా హీరో హీరోయిన్లుగా నూతన నిర్మాతలు తిరివీధి సంతోష్, గొట్టిగింటి రామచంద్రలు నిర్మిస్తున్న చిత్రం 'చాణక్యుడు'. ప్రస్తుతం ఈ చిత్రం డిటిఎస్ జరుపుకుంటోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు చిత్ర ప్రోగ్రెస్ గురించి తెలియజేస్తూ 'లవ్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న మా 'చాణక్యుడు' మూవీకి ప్రస్తుతం డిటిఎస్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రంతో తనీష్ ఇండస్ట్రీలో కమర్షియల్ హీరోగా గుర్తింపు తెచ్చుకుంటాడు. తొలి చిత్రమే అయినా దర్శకుడు జి.శ్రీనివాస్ ఈ చిత్రాన్ని మలిచిన తీరు చాలా బాగా నచ్చింది. త్వరలోనే చిత్ర విడుదల విశేషాలను తెలియజేస్తాం. ఖర్చుకు వెనకాడకుండా మంచి కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల మన్ననలు పొందుతుందని ఆశిస్తున్నాం' అన్నారు.



కోట శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఆలీ, సుబ్బరాజు, ఝాన్సీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి పాటలు: కందికొండ, మంగరాజు, మాటలు: చింతా శ్రీనివాస్, కొరియోగ్రఫీ: శేఖర్, ఆర్ట్: బి.భాస్కరరావు, ఫైట్స్: వెంకట్, సంగీతం: రాహుల్, వెంగీ, ఎడిటింగ్: నందమూరి హరి, కెమెరా: ఇ.ఎస్.హెచ్. ప్రసాద్, కో ప్రొడ్యూసర్: శ్రీమతి రవికళ, స్క్రీన్‌ప్లే: ఎ.వి. రామకృష్ణ, జి.శ్రీనివాస్, నిర్మాతలు: తిరివీధి సంతోష్, గొట్టిగింటి రామచంద్ర, కథ-దర్శకత్వం: జి.శ్రీనివాస్.




Printed & Published by **A.Jayaprakash**. Printed at M/s. Kalajyothi Process Ltd., 1-1-60/5, RTC X Roads, Musheerabad, Hyderabad - 20.
Phone: 040-23543390, Fax : 040-23546149, RNI No. APTEL/2001/4894, Postal Regd. No. H-HD-981/2009-11.
Editorial & Marketing : Chitranjali, Plot No: 219, Road No: 78, Phase:III, Jubilee Hills, Hyderabad - 500 033




Printed & Published by **A.Jayaprakash.** Printed at M/s. Kalajyothi Process Ltd., 1-1-60/5, RTC X Roads, Musheerabad, Hyderabad - 20.
Phone: 040-23543390, Fax : 040-23546149, RNI No. APTEL/2001/4894, Postal Regd. No. H-HD-981/2009-11.
Editorial & Marketing : Chitranjali, Plot No: 219, Road No: 78, Phase:III, Jubilee Hills, Hyderabad - 500 033




Printed & Published by **A.Jayaprakash**. Printed at M/s. Kalajyothi Process Ltd., 1-1-60/5, RTC X Roads, Musheerabad, Hyderabad - 20.
Phone: 040-23543390, Fax : 040-23546149, RNI No. APTEL/2001/4894, Postal Regd. No. H-HD-981/2009-11.
Editorial & Marketing : Chitranjali, Plot No: 219, Road No: 78, Phase:III, Jubilee Hills, Hyderabad - 500 033